ఎల్లప్పుడూ
అస్గర్‌అలి మహ్మద్‌అలి
పర్ఫ్యూమర్స్, లక్నో వారి
అత్తర్లు, జర్దా, తలనూనె, పన్నీరు వాడండి.
కనుగొను:
అస్గర్‌అలి మహ్మద్‌అలి పెర్ఫ్యూమర్స్
సుల్తాన్ హౌస్, హైదరాబాద్

సంపుటము 11 సంచిక 107

గోలకొండ పత్రిక

హైదరాబాద్ గురువారము 25-4-57
సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.
4 పేజీలు 0-1-0 (7 నయాపైసలు)

100704

కాశ్మీర్‌పై సుహ్రావర్దీ ఆశాభావం

లాహోర్, ఏప్రిల్ 24: కస్తూరం జపాన్‌లో పర్యటిస్తున్న పాకిస్తాన్ ప్రధాని శ్రీ సుహ్రావర్దీ విలేకరులతో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యవిషయమై పాకిస్తాన్ ఇండియాపై సైనిక బ్యూరోను ఆధ్యక్షతన ఆధారిలో ఒత్తిడి నూడవ లేదన్నారు- ఇండియాయే ఆ ఆశాభావాన్ని కల్పించుకొని భయపడుతు దన్నారు. కాశ్మీర్ సమస్యను అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించడమనీ, బహుళరాజ్యసమితి సైనిక ఒత్తిడికి లోబడి ఇండియాయే ఒప్పుకు కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు యివ్వగలదని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

మునిసిపల్ కార్మికులకు కరువు భత్యంలో రు. 6 హెచ్చింపు

రాజకీయ బాధితులకు భూముల మంజూరు

మంత్రివర్గ ఉపసంఘం ఆలోచించగలదని రెవెన్యూమంత్రి శ్రీ వెంకట్రావు వివరణ

హైదరాబాదు, ఏప్రిల్ 24

ఇంకా ప్రభుత్వ భూములు కేటాయించబడని రాజకీయ బాధితుల దరఖాస్తులను గురించి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ ఉపసంఘం త్వరలో పరిశీలన జరుపగలదని ఈనాడే రెవెన్యూ మంత్రి శ్రీ కట్టా వెంకట్రావు విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు- తమకు భూములు కావాలని దరఖాస్తులు పెట్టుకున్న రాజకీయ బాధితులు ఇంకా 2360 మంది ఉన్నారు వీరిలో ఎక్కువమంది గుంటూరు జిల్లావారు.



1954 జూన్ నుండి యిప్పటివరకు 819మంది రాజకీయ బాధితులకు 17303 ఎకరాల భూమి ఇవ్వబడిందనీ ఈభూమి కాక మరో 2 లక్షల 80 వేల ఎకరాల మెరక భూములు, చేదు ప్రదేశాలు కేటాయించబడిందనీ నేడు శ్రీ వెంకట్రావు అన్నారు- ఈ రెండు జిల్లాలలో సంయుక్త మద్రాసు ప్రభుత్వం రాజకీయ బాధితులకోసం ఇచ్చిన భూమి వివరాలు లేవు.

మార్చి ఆఖరునాటికి 31 లోగా పెట్టుకొన్న రాజకీయ బాధితుల దరఖాస్తులు మాత్రమే పరిశీలించబడుతాయి గాని అవైన వచ్చినవాటిని ప్రభుత్వం గమనించగలదని రెవెన్యూ మంత్రి యూనేక స్పష్టంగా తెలిపారు-

కాంగ్రెస్ బాధితుడంటే నిర్వచనం ఇది: స్వాతంత్ర్య పోరాటం సందర్భంగా కనీసం మూడు నెలలైనా జైలు శిక్ష అనుభవించిన వ్యక్తి-

ప్రాజెక్టుభూములుకూడా ఇస్తాం

రాజకీయ బాధితులను ప్రాజెక్టుల క్రింద అభివృద్ధికి తేబడే భూములు కేటాయించబడతారనన్న విషయంలో గిందబడినట్లు రెవెన్యూ మంత్రి శ్రీ కట్టా వెంకట్రావు ప్రజలతోనూ కమ్యూనిటీ ప్రయోజనాల నిమిత్తం అవసరం లేకుండే పోరంబోకు భూములు కూడా రాజకీయ బాధితులకు కేటాయించబడగలవని ఆయన అన్నారు-

రొంపేరు భూములు

ఇలా రాజకీయ బాధితులకు కేటాయించేందుకు అనుకూలంగా కాకుండా కాలూకాలో గల రొంపేరు ప్రాజెక్టు క్రింద భూములు రెండువేల ఎకరాలవరకూ ఉన్నాయని కూడా రెవెన్యూమంత్రి ప్రస్తావించారు-

ఇంకా భూములు కేటాయించబడని రాజకీయ బాధితులు మంటూరు నుండి 1441 మంది, పశ్చిమ గోదావరి నుండి 493, కృష్ణా నుండి 167, మిగిలిన జిల్లాల నుండి 180 మంది ఉన్నట్లు తెలుస్తున్నది- వీరంతా ఎక్కడ నివసిస్తున్నారో తెలియదు.

కార్మిక ప్రతినిధివర్గానికి హైదరాబాద్ మేయర్ హామీ

హైదరాబాద్, ఏప్రిల్ 24

మునిసిపల్ పనివారలకు కూడ రు 6 తదనంగా చెల్లించడం తప్పనిసరి అనీ, ప్రభుత్వం ఈ విషయాన్ని ప్రకటించినందున వేతనాలు చెల్లించే రోజునగాని, ఆ తరువాత వారం రోజులలోగాని అది చెల్లించబడుననీ హైదరాబాద్ మేయర్, మునిసిపల్ కమిషనర్ నేడు చెప్పినట్లు వారిని కలసిన మునిసిపల్ పనివారల ప్రతినిధి శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రకటించారు.

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యాన 1500 మంది కార్మికులు పోలీసింపు నేడు మున్సిపల్ ఆఫీసుకు వెళ్ళి తమ ప్రతినిధులుగా యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎస్- సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి అమర్‌నాథభర్గవ్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ ఖాన్ మరియు కార్మికులను అధికారులతో సంప్రదింపులకు పంపారు.

ఈ ప్రతినిధి వర్గం మేయర్‌ను, మున్సిపల్ కమిషనర్‌ను కలిసి ప్రభుత్వం ప్రకటించిన రు. 6ల సహాయాన్ని వెంటనే అమలు జరిపి యీనూరు వేతనాలతో కట్టి యివ్వాలింగా కోరారు. ఈ ప్రత్యేకపు వేతనం కోసం ప్రస్తావించుటకే చిల్లర తయారు చేయాలి కాబట్టి ఇది యీనూరు వేతన సమయానికో మరో నాలానికో యివ్వబడగలదని అధికారులు చెప్పినారని తెలుస్తున్నది.

తమ యూనియన్‌ను పరిగణించాలని కూడా ఒక మెమొరాండం సమర్పించబడింది

కార్మిక కమిటీ యూనియన్ పరిగణనను పొందకపోతే నేడు కార్పొరేషన్‌లోనే పనిచేస్తున్న యీ అంశం అధ్యక్షపదవుల్ల చర్చించబడ లేదనీ నచ్చే సమావేశంలో చర్చించబడుతుందనీ మేయర్ తెలిపారు.

తరువాత మేయర్ పోలీసుగా పనిచేస్తున్న వర్కర్లు చెప్పారు వెళ్ళారు.

ఇంతకుముందు అక్టోబర్ గండ్ పనివడ్డ వర్కర్ల సభ ఒకటి జరిగింది.

మజ్‌దూర్ సంఘరాయబారం

మునిసిపల్ మజ్దూర్ సంఘానికి చెందిన ఐదుగురు సభ్యులగల ప్రతినిధివర్గం గోవిందసింగ్ నాయకత్వములో నేడు మేయర్‌నుకలసి కనీసపు భత్యంలో రు- 6 హెచ్చింపుప్రశ్నను వెంటనే చేపట్టాలన్నారు. ఏప్రిల్ 27వ తారీఖు స్థాయీసంఘ సమావేశంలో యీ సమస్యపై నిర్ణయం గైకొనగలదు కుందని మేయర్ అన్నారు- ఇంతకు ముందు పనివారలు ఈ తేదీంపుతీశారు. ఆ తరువాత జరిగిన సమావేశంలో గోవిందసింగ్ ప్రభృతులు ప్రసంగించారు.

కార్పొరేషన్‌ను ఎదుర్కొంటున్న రెండు సమస్యలు

మూడో కార్మికసంఘాన్ని నిర్మించడం, వేతనాల్ని హెచ్చించడం అనే రెండుసమస్యలూ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌ను తీవ్రంగా ఎదుర్కొంటున్నవి- మునిసిపల్ మజ్దూర్ సభ, బల్దియా కార్మిక సంఘాలను కార్పొరేషన్ యితరపక్షాలు గుర్తించినవి- కమ్యూనిస్టుల మునిసిపల్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ సంఘంకూడ యిప్పుడు గుర్తింపుకు కోరుతున్నది- కార్మికమజ్దూర్ సభకు అనుబంధంగాఉన్న మునిసిపల్ మజ్దూర్ సభలోనే పనివారలలో మెజారిటీ సభ్యత్వాన్ని కలిగిఉన్నారు- బల్దియా సమాచార సంఘం తమకు 5,500 సభ్యత్వం ఉందని ఒక పత్రాన్ని చేసారు- యీ రెండూ కార్మికులకు కాలు పేపరేస్తున్నవి.

ఇజ్రాయిల్‌లో సంబంధాలుండవు

భారత విదేశాంగ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

ఇజ్రాయిల్ దేశంలో యిప్పుడు గాని యెప్పుడుగాని భారతదేశం ప్రాతినిధ్య పూర్వకమైన సంబంధాలేర్పరచుకొని కరస్పరం ప్రతినిధుల్ని ఏర్పాటు చేసుకోదలుచుకోదని యీ రోజు భారతవిదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.

త్వరలో ఇండియా-ఇజ్రాయిల్ మధ్య ప్రాతినిధ్యపూర్వకసంబంధాలు ఏర్పడనున్నట్లు ఒక పాకిస్తాన్ పత్రిక ప్రచురించినవార్త నాయన నేడు ఖండించారు.

అణు ఆయుధాలు

ఉపయోగించరాదని పోప్

విటికన్‌సిటీ, ఏప్రిల్ 24

పోప్ పియస్ (పకటనలో అణు ఆయుధాల ఉపయోగాన్ని ఖండిస్తూ అణుశక్తిని శాంతికార్యాల ప్రయోజనాలకు వినియోగించవలసిందిగా శాస్త్రజ్ఞులకు విజ్ఞప్తి చేశారు.

అగ్నిప్రమాదాలలో 14 గురి మృతి

నవగాబాదు, ఏప్రిల్ 24

ఆకుంగండ్ గ్రామంలో గతరాత్రి అగ్ని ప్రమాదం సంభవించి ముగ్గురు స్త్రీలు, ఇద్దరు పిల్లలతోసహా ఏడుగురు చనిపోయారు, సుమారు 100 మంది నిరాశ్రయులైనారు-

రీవఘాట్‌లో

బారబంకి, ఏప్రిల్ 24: గోమతి నదీతీరానగల రీవఘాట్‌లో అగ్ని ప్రమాదం సంభవించి ముగ్గురు స్త్రీలు, ఇద్దరు స్త్రీలతోసహా ఏడుగురు ఒక యింటిలోనే చనిపోయారు- 70 పిండ్ల యింటి పెద్ద ఒక్కడే ఆ యింటిలో బ్రతికి బయటపడినాడు.

బన్సీలాల్ పేటవద్ద గుడిసెలు

బలవంతాన వందకుటుంబాలకు నిరాశ్రయత

సికింద్రాబాద్, ఏప్రిల్ 24

బన్సీలాల్‌పేట సమీపంలోగల చాదాపు 100కుటుంబాలనుఅక్కడి గుడిసెల నుండి ప్రభుత్వం బలవంతంగా లేవగొడుతున్నట్లు సికింద్రాబాద్ హౌస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ సాంబమూర్తి తెలుపుతున్నారు. ఈకుటుంబాలు చాదాపు 10 సంవత్సరాలుగా అక్కడ నివసిస్తున్నాయి- వీరికి పరిశ్యాన్నాయ నివాస స్థలం చూపబడలేదట.

త్వరలోనే ఒక రాయకారవర్గం స్థానిక స్వచ్ఛందసంస్థల శాఖామంత్రిని కలిసి యీ గుడిసెల్లో నివసిస్తున్న వారి కష్టనష్టాలను వివరించి సాయం కోరనున్నట్లు తెలుపబడింది.

(ఎ- ఎన్- ఎస్)

త్వరలో రెండు వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు

ఒకటి ఆంధ్రలో, ఒకటి తెలంగాణలో నెలకొల్పడానికి నాగార్జున సాగర్ ప్రాజక్టుబోర్డు అభివృద్ధి కమిటీ నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 24

ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయ పరిశోధనకు రెండు ప్రధాన కేంద్రాలను, మూడు సబ్ స్టేషన్లను నెలకొల్పాలని నాగార్జునసాగర్ ప్రాజక్టుబోర్డు అభివృద్ధికమిటీ నిర్ణయించినదని బోర్డు కార్యదర్శి శ్రీ ఎస్. చక్రవర్తి నేడు విలేకరులకు తెలిపారు. ప్రధాన కేంద్రాలలో ఒకటి ఆంధ్రలో, ఒకటి తెలంగాణలో నెలకొల్పబడును.

ప్రాజక్టు నీటిలో పేద్యం చేయబడే ప్రత్యేక నేలపై పరిశోధన జరగడానికి అవకాశ మివ్వబడుతుంది. ఈ కేంద్రాల స్థలాలు నిర్ణయింపబడుతుంది.

ఈ ప్రాజక్టు క్రింద హైడ్రో-ఎలక్ట్రిక్ వ్యవసాయిక పరిశ్రమ సాంకేతిక, ఆర్థిక సర్వేను జరిపే అంశాలిన్నీ కూడ కమిటీ పరిశీలించినది. అందు హైడ్రో-ఎలక్ట్రిక్ వ్యవసాయ సర్వేను వ్యవసాయ పరిశోధన భారతీయ కౌన్సిల్, సాంకేతిక ఆర్థిక సర్వేను ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహిస్తాయి. ఈ పనికై మూడేళ్లకు రు 2 లక్షలు ఖర్చు చేయబడును.

కాట్టా వ్యవసాయశాఖ ఈనంతత్సరం అక్టోబరునుండి నెలకు 2 లక్షల ఎకరాల చొప్పున పడి ప్రక్కన నేల సర్వేను ప్రారంభిస్తుంది.

రు- 6 3 లక్షల ఖర్చులో కాలువ పడి ప్రక్కన 14 నుండి 15 మైళ్ల పరకూగల 1 మైలు మూరం (క్రమక్రమం పనిని చేపట్టడానికి కమిటీ భారత సేవక సమాజానికి అనుమతిని చ్చింది- మొత్తం సమాజానికి యివ్వనున్నారు- 11 5 లక్షల పనిలో రు- 1 లక్ష పని కాలువ ఎడమ ప్రక్కన యిప్పటికే పూర్తయింది.

ప్రాజక్టుపరిధిలో మునిగిపోయే గ్రామాల ప్రజలు (సుమారు 2,500 కుటుంబాలు) పునరావాసానికి ఒక అధునాతన పట్టణాన్ని నిర్మించేందుకు వీలుగా ప్రణాళికలు రూపొందించాలని కూడా కమిటీ నిర్ణయించినది.

దేశమంతటా మహిళా శాసన సభ్యురాండ్ర గోష్ఠుల ఏర్పాటు

ఎ.ఐ.సి.సి. మహిళా విభాగంచే మేనెల- స్త్రీలనెదుర్కొంటున్న సమస్యల పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

అఖిలభారత కాంగ్రెసు కమిటీ మహిళావిభాగం దేశంలోని అనేక ప్రదేశాలలో కాంగ్రెసు మహిళా శాసన సభ్యురాండ్ర గోష్ఠులను ఏర్పాటు చేస్తున్నది. ఆ సమావేశాలలో దేశాన్ని ముఖ్యంగా స్త్రీలను ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు చర్చించబడుతాయి.

దేశమంతటా యిట్టి గోష్ఠులు ఏర్పాటు చేయబడటం యిదే తొలి కార్యక్రమం. ప్రతిగోష్ఠి 7 రోజుల పాటు జరుగుతుంది.

ఈ విషయమై దేశం 7 జోన్లుగా విభజించబడింది. ఆరు జోన్లలో మే తొలినూ, దక్షిణ జోన్‌లో జూన్ రెండోవారంలోనూ ఈ గోష్ఠులు ఢిల్లీ, లక్నో, పాట్నా, కలకత్తా, బొంబాయి, భోపాల్, బెంగళూరులలో జరుగుతాయి.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యురాలు శ్రీమతి ఇందిరాగాంధీ ఈ విషయంలో కాంగ్రెస్‌ధ్యక్షురాలితో మాట్లాడుతున్నారు- ఈ గోష్ఠులకు తమ సహకారం యివ్వాలింగా ఆమె ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల అధ్యక్షులిన్ని కోరింది-

ప్రముఖ నాయకులు, పండితులు, ప్రొఫెసర్లు భారత రాజ్యాంగం, పార్టీ విధాన ప్రభుత్వం, శాసన సభలు మరి, సాంఘిక సంక్షేమం, కమ్యూనిటీ అభివృద్ధి ప్రాజక్టులు, పంచవర్ష ప్రణాళిక, విదేశాంగ విధానం, ప్రజలు శాసన సభ్యుల మధ్య సంబంధాలు మున్నగు అంశాలపై ప్రసంగిస్తారు.

స్త్రీలకులు సుచేతా కృపలాని, సుభద్రా జోషి, ఉమాదేవి, లక్ష్మీమీనన్, కాశేశ్వరి నిజ్లా, ఎం- చంద్రశేఖర్, డి కిస్లిజీ దేవి, జైశ్రీరాజె మున్నగు ప్రముఖ మహిళలు కీ స్వీకర్తలుగా ఒప్పుడే అప్పుడే గోష్ఠులకు ఏర్పాట్లు చేస్తున్నారు.

అవినీతి నిరోధానికి మంత్రుల పూనిక

బొంబాయి ప్రభుత్వపు కొత్త పథకం

భుజ్, ఏప్రిల్ 24

పరిపాలనా విషయమైన సమస్యలను సత్వరమే పరిష్కరించే నిమిత్తం బొంబాయి ప్రభుత్వం ఒక పథకాన్ని అమలుపరచ దలుస్తున్నట్లు బొంబాయి రెవెన్యూమంత్రి శ్రీ రజిత్‌లాల్ పరీఖ్ నిన్న యిక్కడ ఒక కాంగ్రెస్ కార్యకర్తల సమావేశములో ప్రకటిస్తూ తెలిపారు.

ఈ పథకం ప్రకారం ప్రతిమంత్రి రెండు జిల్లాల సమస్యలపట్ల శ్రద్ధచూపుతారు. ఆ జిల్లాలో ప్రజలకు కావలసిన అంశాలు గమనించి వాటిని పరిష్కరించడం ఆ మంత్రి బాధ్యతలో ఉంటుంది. ఈ విధంగా అయితే ప్రజలలో నేరుగా సంబంధాలు ఏర్పడి ప్రజల దైనందిన సమస్యలు మంత్రులకు అవగాహన కాగలవని శ్రీరజిత్‌లాల్ పరీఖ్ తెలిపారు-

సాధారణంగా పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన ఆలస్యాలు వల్లనే అవినీతి పెరుగుతుందనీ, యీ అవినీతి తొలగాలంటే పరిపాలనా యంత్రాంగాన్ని వికేంద్రీకరించాలనీ కూడా శ్రీ పరీఖ్ అన్నారు-

రాయితో రహమాన్‌ఖాన్ చర్చలు

కలకత్తా, ఏప్రిల్ 24

తూర్పు పాకిస్తాన్ ముఖ్యమంత్రి రహమాన్‌ఖాన్ నేడు కర్చీతు వెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి- సి- రాయ్‌తో కలిసి కాంగ్రెసులు తమతమ సమస్యల్ని చర్చించారు. అనారోగ్యంగా ఉన్న ఖాన్‌కు డా॥ రాయ్ పరీక్షించి ఉండెను.

శ్రీ రామకుమార వర్మ దీక్షా విరమణ

హైదరాబాదు, ఏప్రిల్ 24

తిరుపతి జేసిస్ పాఠశాలలోగల కొన్ని పరిపాలనా విషయమైన లోపాలను సరిచేయడానికి ప్రభుత్వం పూనుకోలేదని నిరసన పూర్వకంగా ఏప్రిల్ 1న నిరాహార దీక్ష పూనిన ఆంధ్ర ప్రదేశ్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీ రామకుమార వర్మ తన దీక్షను ఏప్రిల్ 20వ తేదీన విరమించారు- గోపువారి పాలెంలో శ్రీ వర్మ దీక్ష స్వీకరించి ఉండెను.

హైదరాబాద్ పిలుపు

కవిరాజ్ పండిత్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి త్రికాండ ప్రఖ్యాత నవరత్న కల్పకనిపుణుడు.

హైదరాబాదు నందు ప్రతి నెల 27 వ తేదీన శాక్షుల్ హోటల్, కింగ్‌కోఠి రోడ్, ఫోన్: 5591 సంప్రదించవచ్చును.

సంప్రదించు వేళలు:
ఉ॥ 9-0 గం॥ నుండి 12 30 వరకు మరియు సా॥ 4 0 గం॥ నుండి 7-30 గం॥ వరకు వారినికలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమము తప్పకుండుటకుమీరు విమానములో ప్రయాణము చేసెదరు.

"నవరత్నకల్ప" వాడండి

రవలు, రత్నములు, వజ్రములు, పగడము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణి వగైరా నవరత్నములతో తయారు చేయబడి దీర్ఘవ్యాధుల నిర్మూలనకు అమోఘమైన ఔషధము సుస్థిర ఆరోగ్యము ఇది ఒక్కటే ఉచిత లిటరేచర్

Navaratna Jalan

ప్రపంచ కళాఖండాలను దర్శించుటకు
అమూల్య అవకాశం!
మూడవ అంతర్జాతీయ సమకాలీన చిత్రకళా ప్రదర్శనం
ప్రపంచపు పెద కళా సంపదను చూడండి
లకు :-
పారిశ్రామిక ప్రదర్శనమైదానం
ముషీరాబాద్ రోడ్, హైదరాబాద్-(ద)
ప్రతిరోజు. సా॥ 5-0 నుండి 9-0 గం॥ వరకు.
25 ఏప్రిల్ వరకు మాత్రమే.
ప్రవేశరుసుము. 5 నయాపైసలు.

టెండరు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ

1957 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి 1958 మార్చి 31 వ తేదీ వరకు వస్త్రములు ఉపకరణములు, మార్పుచేయబడిన బాడ్జీలు మొదలగు వాటికి సంబంధించిన చిల్లర వస్తువుల సరఫరా కొరకు టెండర్లు-

ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖకు 1-4-1957 నుంచి 31-3-1958 వరకు అవసరమయ్యే దుస్తులు మరియు ఉపకరణములు మొదలగు వాటికి సంబంధించిన చిల్లర వస్తువుల సరఫరా కొరకు సీల్డ్ చేసిన టెండర్లు కోరబడుతున్నవి టెండర్లు దినువ సంతకం చేసిన వారికి 1957 మే 25 వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటల వరకు చేరవలెను-

2 టెండరు, కంట్రాక్టు ఫారాలను, అవసరమైన వస్తువుల పట్టికనుకు 2-0రిల ఫీజు చెల్లించి హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ పోలీసు ఇనస్పెక్టరు జనరల్ కార్యాలయం నుంచి పొందవచ్చును. ఫీజు మొత్తం ఏ పరిస్థితుల్లోనూ వాపసు చేయబడదు ఈ ఫీజును ప్రభుత్వ ట్రెజరీలో గాని లేదా ఇండియా స్టేటు బ్యాంకు యొక్క ఏదైనా శాఖలో గాని "XXIII పోలీసు జె మిస్సెలెనెయస్- మిస్సెలేనియస్" అన్నపద్దు క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి జమకట్టవలెను.

జె. ఎస్- సల్దాన్హా,
అసిస్టెంటు పోలీసు ఇనస్పెక్టరు జనరల్
(సం) పోలీసు ఇనస్పెక్టరు, జనరల్ తరఫున.
ఆంధ్రప్రదేశ్ పోలీసుఇనస్పెక్టరు జనరల్ కార్యాలయం,
హైదరాబాదు-దక్కన్
18-4-1957

రేపు వారము
విజయా వారి
గొప్ప పౌరాణిక చిత్రము.
"మాయా బజార్"
(తెలుగు)



ఎన్. టి. రామారావు
ఎ. నాగేశ్వరరావు,
రేలంగి,
సి. ఎస్. ఆర్.
సావిత్రి,
మరియు సూర్యకాంతం.
సాగర్ హైదరాబాద్.
ప్యారడైజ్
సికింద్రాబాద్.
(ఎయిర్ కండిషన్డు)
నేడు 2 ఆటలు:
6-0, 9-30 గం॥
మార్కండేయ- వరంగల్.
సిటీ- రాయచూర్.
ప్రభాత్- నిజామాబాద్.
శ్రీరామ్- కొత్తగూడెం.
మెజిస్టిక్-మహబూబ్‌నగర్.
రోజ్ - కరీంనగర్.
సుందర్- ఖమ్మంమెట్టా.
అందరికీ

అగర్‌బత్తి
జస్టర్
పులి

ఇందలంలో సం॥ చైత్ర బహుళ పాడ్యమి
రా. 12 9 శక. సా 4 35
రా వ. 11-40 మొ॥ 1-26 వరకు
పరూధిని నామసంవత్సరం.
శాలివాహనశకము శేషి (5-2-1879)

తుకారాం - శివాజీ

తుకారాం కీర్తన విని శివాజీ ముగ్ధుడాయెను. అంతట ఆ భక్తుని సత్కారముకొనను ఒక వల్లకి వచ్చినది. ఆ సమయములో తుకారాం వేదవర్ణనాతీతం. 'ఇదే మిరా పరమేశ్వరా, నా కెందు కొచ్చిందిరా ఈ అవదా?' అని భక్తుడు మొరలిడెను. వల్లకిని చూడగానే తుకారాముకు తేలుకుట్టినట్లాయెను.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1957 ఏప్రిల్ 25
గురువారము

ఉపరాష్ట్రపతి

రెండవ వర్ధంతియగు డాక్టర్ రాధాకృష్ణగారు భారత రిపబ్లిక్ ఉప రాష్ట్రపతిగా యెన్నుకొనబడినారు. పూర్వం వలెనే యీసారిగూడ యీ యెన్నిక పోటీలేక జరిగినది. ఇది అన్ని రాజకీయపక్షాలకు ఉపరాష్ట్రపతియందుగల ఆదరాభిమానాలకు చక్కని నిదర్శనము. డా॥ రాధాకృష్ణగారికి మా హృదయపూర్వక అభినందనలు.

వేదాంతవేత్తలైన రాధాకృష్ణగారు రాజకీయ అధికారం నందు మోజు కలిగినవారు కారు. ఈసారి యీ పదవి యొక్క బాధ్యత నుండి విరమించవలెనని వారు నిర్ణయించుకొని యుండిరికూడ కాని జాతీయ నాయకులైన డా॥ రాజేంద్రప్రసాద్, శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీ గోవిందవల్లభపంత్ గారల విజ్ఞప్తిని అనుసరించి దేశము యొక్క అవసరాలను గుర్తించి వారు మరొక అయిదు సంవత్సరాలపాటు యీ పదవి యొక్క బాధ్యతలను నిర్వహించుటకు అంగీకరించినారు. ఇది భారత ప్రజలకు అందరికీ సంతోషకరమయిన సంగతి.

డా॥ రాధాకృష్ణగారు గొప్ప రచయిత; మేధావి; వేదాంతవేత్త. వారికి ఆంగ్లభాషపైనగల అధికారము అద్వితీయమయినది. వారి గ్రంథాలు అనేక ఐరోపా భాషలలోను, ఇతర విదేశ భాషలలోను పరివర్తింపబడి, సకల ప్రపంచములోని విజ్ఞానుల ప్రశంసలను పొందినవి. వారి వక్తృత్వము నిరుపమాన మయినది. వారి వచోవిలాసము చూచి నప్పుడు నాలుకపైన సరస్వతీదేవి నాట్యమాడుచున్నదా యను అభిప్రాయము కలుగుచున్నది.

డాక్టర్ గారు నిష్కళంక దేశభక్తులు, వారు ప్రత్యక్షముగా కాంగ్రెసులో పనిచేయనప్పటికిని లాంఛనప్రాయముగా కాంగ్రెసులో సభ్యులు కాకపోయినప్పటికిని మొట్టమొదటినుండి నూటికి నూరుపాళ్ళు జాతీయవాది. భారతదేశానికి స్వాతంత్ర్యము రాకపూర్వము దేశనాయకులు స్వరాజ్యమునకై పోరాటము సాగించుచుండిన కాలమున వారి సంపూర్ణమయిన సానుభూతి సహకారాలు గాంధీ, మాలవ్యా, నెహ్రూ ప్రభృతులైన నాయకులకు లభించియుండెను. అంతేకాదు ఆ కాలమున అనేక పర్యాయములు భారతజాతీయ కాంగ్రెస్ పట్ల వారు తమ గాఢమయిన అభిమానమును ప్రకటించియుండిరి. స్వాతంత్ర్యప్రాప్తికి పూర్వం క్లిష్టపరిస్థితులలో కాంగ్రెస్‌కు వారి సంపూర్ణ సహాయ సహకారాలు లభించియుండెను.

స్వాతంత్ర్య ప్రాప్తి తరువాత దేశముయొక్క అవసరములను గమనించి వారు స్వతంత్ర భారత ప్రభుత్వమునకు పెట్టనికోటగా నిలిచిరి. భారత రాజ్యాంగ పరిషత్తులో సభ్యులుగా పనిజేసి భారత రాజ్యాంగ ఆశయ తీర్మానమును బలపరచి, రాజ్యాంగ పరిషత్తు కార్యక్రమ నిర్వహణలో అనేక విధాలుగా తోడ్పడినారు. ఇండియా, రష్యాలమధ్య అంతగా స్నేహసంబంధాలులేని క్లిష్టపరిస్థితిలో వారు రష్యాకు భారత రాయబారిగావెళ్ళి తమ కర్తవ్యమును అత్యంత ప్రతిభావంతముగా నిర్వహించియున్నారు గడచిన అయిదు సంవత్సరాలలో ఉపరాష్ట్రపతియొక్క బాధ్యతలను వారు అత్యంత సమర్థతతో నిర్వహించియున్నారు.

డాక్టర్ రాధాకృష్ణగారు జగత్కల్యాణమును కోరు విజ్ఞానమూర్తులు; ప్రపంచపౌరులు. వారి దృక్పథము మిక్కిలి విశాలమైనది విదేశాలలోని మేధావులతో, ప్రముఖులతో వారికి గాఢపరిచయము కలదు. ప్రపంచ సమస్యలు వారికి కరతలామలకములు. వారి యొక్క అపారమైన అనుభవము, పరిణత ప్రజ్ఞ, సునిశిత మేధస్సు, భారత దేశాభ్యుదయమునకు, ప్రపంచశ్రేయస్సుకు ఉపయోగపడగలదని నిస్సందేహముగా చెప్పవచ్చును.

కేరళ ఎం. ఎల్. ఏ. ఆమరణ దీక్ష

సమ్మె చేస్తున్న కార్మికుల అభ్యర్థనలన్ని ప్రభుత్వం ఆమోదించాలని కోరుతూ

త్రిచూర్, ఏప్రిల్ 23

ఇర్కడకు 20 మైళ్ళ దూరంలో గల ముకుందపురంలో సమ్మెచేస్తున్న జరోలా కొచ్చిన్ పెంటిలకార్మికుల అభ్యర్థనలన్ని ప్రభుత్వం ఆమోదించేటట్లు చేసే నిమిత్తం కేరళ అసెంబ్లీ ప్రజా సోషలిస్టు సభ్యులు శ్రీ సి-ఎఫ్- జనార్దనన్ నేడు ఆమరణదీక్షను ప్రారంభించారు.

ప్రభుత్వం ఆ సమ్మె విషయమై ఎట్టి రాజీకార శ్రియత్నాలూ చేయకుండా మధ్యవర్తి తీర్పుకు నిరాకరించగా- సుమారు 24 మంది కార్మికులు కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్నారు.

గాంధీజీ ఆశించిన పరిపక్వ సమాజ సాధన

వికేంద్రీకరణ ద్వారానే సాధ్యమని స్వామి రామానంద తీర్థ

హైదరాబాద్, ఏప్రిల్ 24

గాంధీజీసిద్ధాంత అధ్యయన సప్తాహము ఇటీవల గాంధీ భవన్‌లో జరుగబడింది. గాంధీ జ్ఞానమందిరం విద్యాసంస్థ సమితి వారు నిర్వహించిన ఈ సప్తాహంలో చేయబడిన ప్రసంగాలలో కొన్ని ఇక్కడ ఇవ్వబడుతున్నాయి.-

శ్రీ హెట్టర్ అభయవర్ధన్ 'సోషలిస్టు దృష్టిలో గాంధీ సిద్ధాంతాలు' అనే విషయంమీద మాట్లాడుతూ సోషలిస్టు ఉద్యమం మీద గాంధీజీ చేసిన ప్రభావాలను యిలా వివరించారు:

"మార్క్స్ ప్రభావం ప్రపంచ సోషలిస్టుఉద్యమాల మీద తడ్డుకూట శాస్త్రం. మార్క్సిస్టు, ఉత్పత్తిసాధనాలు మొదలయిన భౌతికశక్తుల ద్వారా మానవ జీవిత వికాసం పరిమితం చేయబడుతున్న రోజులలో మార్క్స్ సిద్ధాంతాలకున్న ప్రభావం కాదనలేం విలే మార్క్స్ చెప్పిన ఈ భౌతికశక్తుల ప్రభావం నుండి మానవుని విముక్తుణ్ణి చేయడానికి మానవశక్తియొక్క వికాసాన్ని సర్వస్వతంత్రం చేయడానికి సోషలిస్టు ఉద్యమం కృషి చేస్తున్నది. నేను చెపుతున్న ఈ 'సోషలిస్టు' నిర్వచనానికి దేశంలో వ్రేలుబడుతున్న నిర్వచనాలకూ చాలా తేడా ఉన్నది. ఆసోషలిస్టు కాంగ్రెస్ సమావేశాలలో చెప్పిన భాష్యమయిన శక్తులచే పరిమితము చేయబడుతున్నవే.

దక్షిణాఫ్రికాలో అనుకోకుండా జరిగిన ఒక సంఘటన గాంధీజీ ప్రజారంగంలోకి దించింది. అప్పటివరకూ అయనజీవితం చేపడగలదా ప్రజారంగంలో నడుంబిగించి తన కార్యక్రమాలద్వారా అయన మానవ జాతిని ప్రభావితం చేస్తూ పోయారు. ఒక గొప్ప వ్యక్తి దనపోయిం తర్వాత అయన ప్రభావం ఉన్నప్పుడు అయనగట్ల మేము ప్రతర్తించిన ప్రవర్తన తత్వాలు ఉత్పాదించి విడుదలించుకోవడం అవసరం. అది మన్నుల్ని మేం కించపరచుకోడమే గాక ఆ మహాపురుషుని కించపరచడం కూడా. అయనచెప్పిన మాటలద్వారా కాని, అయన వ్రాసిన వ్రాతల వలన కాని సోషలిస్టుఉద్యమం ప్రభావితం కాలేదు. కాని అయన జీవితంలో చూపించిన ఉదాహరణల్లో ధైర్యంలో మాత్రం మేం చాలా వెనుకబడి తప్పలేదు.

1947 లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మాకు గాంధీజీ వ్యక్తిత్వం సంపూర్ణంగా గోచరించింది- అధికారం కాంక్షకూ, కార్యక్రమానికీ ముడి లేదని అయన ఆదరణ ద్వారా చూపించారు. ఒక ఆశయాన్ని సాధించడానికి అధికారం తప్పనిసరి అయినప్పుడు, ఆశయానికీ, ఫలితానికీ మధ్యనుండే అగాధం అధికమైపోతుంది. అప్పుడు ఆదర్శాలే వక్రమైపోతాయి. మొన్న 1957 లో జరిగిన ఎన్నికలలో మొట్టమొదటి సారిగా భారతదేశంలోని ఒక రాజకీయ పార్టీ అధికార కాంక్షకూ, ఆశయానికీ సంబంధంలేని కార్యక్రమాన్ని తన త్రిణాకర్రిలో ఇచ్చింది. ఇలా ఇచ్చినందువల్ల మా పార్టీ విదోసాధించిందని చెప్పనటం లేదు అయినా అది నక్రమమనుంధాలో పురోగమిస్తున్నదని మాత్రం చెప్పగలను: దేశంలో నేడు రాజ్యాంగబద్ధత్వం అనేదానికి సిద్ధాంతం ఉద్యమాలను దల్లరపుస్తున్నది. ఎన్నికలలో నెగ్గాలి, దేశాన్ని పాలన చేయాలి" అని సిద్ధాంతపు ఉద్దేశం. ఎన్నికలలో నెగ్గలేక ప్రజలందరూ ఎక్కడ ఆశ్చర్యపడతారో గాంధీజీ జీవితంలో, అయన పరిణామాలన్నిటిని, అయన సిద్ధాంతాలన్నిటిని అర్థరహితమౌతాయి' అని చెప్పుతూ "ఎన్నికలలో మేము కెలుకుగాని నీట్లపడుతూని గాక ప్రజలలో మేము చేస్తున్న ఆదరణను చూసి మా పార్టీని గుర్తించండి" అని సోషలిస్టుల తరఫున సభికులను అర్థించారు శ్రీ హెట్టర్.

గాంధీజీ రాజకీయ సిద్ధాంతాలు

'గాంధీజీ రాజకీయ సిద్ధాంతాలు' అనే విషయం మీద స్వామి రామానందతీర్థ ఈ క్రింది విధంగా ఉపన్యసించారు:

"గాంధీజీ రాజకీయ సిద్ధాంతాలు అంటూ ప్రత్యేకంగా యేవీ లేవు అయన సిద్ధాంతాలన్నీ సంపూర్ణజీవిత సిద్ధాంతాలు- రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రవృత్తులు విభిన్నమైన పరిస్థితులుకావు. అవి ఒకదానిమీద ఒకటి ఆధారపడియుంటాయి. గాంధీజీ మనకు మూడు ముఖ్య విషయాలు చెప్పారు. 1. సామాజిక దృష్టిలో న్యాయం, 2 వ్యక్తిగత స్వేచ్ఛ, 3. జాతీయ స్వాతంత్ర్యం.

ఉద్దేశం కంటే ఆ ఉద్దేశాన్ని సాధించే సాధనమార్గానికి గాంధీజీ ప్రాముఖ్యం యిచ్చారు. తక్కువ దూరాలలో సాధించుకున్న స్వాతంత్ర్యంద్వారా ప్రజాజీవితంలో మౌలికమయినమార్పుని సాధించడం అసాధ్యం. గాంధీజీఆర్థికవ్యవస్థనుచేసి రాజకీయవ్యవస్థను చూడలేదు. ఆర్థిక స్వాతంత్ర్యం లేని రాజకీయ స్వాతంత్ర్యం బూటక ప్రజాస్వామ్యమని గాంధీజీ విశ్వాసం. అయన అందులో వికేంద్రీకృత, పార్టీ రహిత ప్రజాస్వామ్య వ్యవస్థనూ పాటు, వికేంద్రీకృత ఆర్థికవ్యవస్థను కూడా కోరారు- ఇప్పుడున్న ఈ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో మెజారిటీ మైనారిటీ వర్గకృష్టి అని పార్శ్వమౌతున్నది- గాంధీజీ ఆశించిన ప్రజాస్వామ్యం ఇటువంటిది కాదు అయనకన్నుమూ సంఖ్యాబలంమీది ప్రజాస్వామ్యాన్ని చూడలేదు- అయన అల్పసంఖ్యాకులపట్ల అత్యంత శ్రద్ధ వహించిన జాబితా వాస్తవమే- అయితే అది వారిలోని అల్పత్వాన్ని తొలగించి విశాల మానవ సమాజంలో వారిని సమభాగాలుగా చెయ్యడానికే.

గాంధీజీ ఆశించిన పరిపక్వ సమాజం, రాజ్యాధికారం అల్పతమంగా ఉండే పరిస్థితి- అది వికేంద్రీకరణ ద్వారానే సాధ్యపడుతుంది. ప్రత్యక్ష ఎన్నికలద్వారా ఎన్నుకోబడిన గ్రామ సమితులకు రాజ్యాధికారంలోని మౌలికాధికారం ఉంటుంది. గ్రామ సమితులచేత పరోక్షంగా ఎన్నుకోబడిన కేంద్రీకృత రాజ్యవ్యవస్థ పరిమితమైన అధికారాలు కలిగి ఉండి అనివార్యమైన కేంద్రీకృత వ్యవస్థలను, ఉదాహరణకు (జాతు)పోస్టు, విద్యుచ్ఛక్తి మొదలగు వాటిని నిర్వహిస్తుంది- ఇప్పుడు ప్రభుత్వం విశ్వాసం చేస్తున్న గ్రామ పంచాయితీలకూ, గాంధీజీ ఊహించిన పంచాయితీ రాజ్యానికీ లేక గ్రామరాజ్యానికీ ఎక్కడా పోలికలేదు- ఇప్పుడున్న గ్రామపంచాయితీలు ఉత్పన్న విగ్రహాలు మాత్రమే- గ్రామరాజ్యంద్వారానే రామరాజ్యం సాధించబడుతుంది- దానికి మనమందరం కృషి చెయ్యాలి.

గ్రామాలు స్వయం సంపూర్ణం కావాలి. మన ఆర్థిక వ్యవస్థ ఈ ఉద్దేశ సాధన మార్గంలో వికేంద్రీకరించబడాలి- మన దురదృష్టంవల్ల మం ప్రణాళికాకారులు ఇటువైపు దృష్టి ప్రసరించుటలేదు. వారు గాంధీజీ మార్గాన్నుండి తప్పారు- గ్రామపరిశ్రమలకు సహాయం అనే పేరుతో చేసే భిక్షాదానాలవల్ల ప్రయోజనం శూన్యం- గ్రామ పరిశ్రమలే మన ఆర్థిక జీవితంలో ప్రముఖ పాత్ర వహించాలి- ఈ పద్ధతిద్వారా మనం వికేంద్రీకృత ఆర్థికవ్యవస్థ, తద్వారా వికేంద్రీకృత రాజకీయ వ్యవస్థ, గ్రామరాజ్యం; తద్వారా రామరాజ్యం స్థాపించుకోగలం."

టోకియోలో పాక్ ప్రధాని

టోకియో, ఏప్రిల్ 23

పాకిస్థాన్ ప్రధాని సుహ్రావర్దీ వారంరోజుల పర్యటనకై ఇర్కడికి వచ్చారు- విదేశవ్యవహారాలశాఖ మంత్రి కిషి ప్రతినిధులతో మాట్లాడుతూ ఉభయ దేశాలకు ప్రయోజనకరమైనవంతాలు చర్చించడానికి తాను వచ్చారని జపాన్ ప్రభుత్వ నాయకులతో రెండు దేశాలమధ్య ఆర్థిక సాంస్కృతిక స్నేహసంబంధాల పెంపొందించుకొనుటకై చర్చలు జరుపగలమన్నారు.

వెనుకబడిన తరగతుల అభివృద్ధి

ప్రభుత్వం కల్పించే సౌకర్యాల వినియోగించుకోవాలని మంత్రి శ్రీ సంజీవయ్య

(మా. వి)

వరంగల్లు, ఏప్రిల్ 24

ప్రభుత్వంవెనుకబడినవారి అభ్యుదయానికి, కళాశాలలలోను, ప్రభుత్వోద్యోగాలలోను 25 0/0 రేటాయించిన ఈ సదుపాయాలను ఆయా జాతులవారు సద్వినియోగపరచుకోవాలని తద్వారా విద్యా వైజ్ఞానిక రంగాలలో అభ్యుదయాన్ని సాధించడానికి ఆర్థికరంగమును పునర్నిర్మించుకోవాలని రాష్ట్ర కార్మిక, సాంఘిక, సంక్షేమ శాఖల మంత్రి శ్రీ జాషువాదరం సంజీవయ్యగారు వరంగల్ జిల్లా నాయీ పనివారల ప్రథమ వార్షిక సభలను ఇటీవల ప్రారంభిస్తూ అన్నారు.

నాయీవృత్తివారికి మేళాలు దేవాలయములయందు పన్నాయి నాయింపడం మొదలగు వాటివల్ల లభించిన ఇనాంభూములు కొన్ని ప్రజాంశాలయందు సానుచేయగల స్థోమత లేని వారు అనుభవం పొందలేక కలవారి వద్ద కొన్నిచోట్ల అల్పధరకు అమ్ముకొని పర్చలేక తమభూములను వారికిఅప్పగించడం జరుగుతున్నదని చెపుతూ ఇట్టి భూములు ఇనాములుగాకన్న శాశ్వతంగా అనుభవించడానికి ఉపయోగించేటట్లు పట్టాలుగా రూపొందించటం సమంజసమని తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తూ నాయీవృత్తి వారు కేవలం క్షుర కర్మలోనే సంతృప్తి పొందక కుల మత తత్వాలకు అతీతులై విశ్వ సమాజ నిర్మాణానికి కృషిచేయాలని వారు కోరారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ టి. పాపయ్యగ్రీవాచారిగారు ప్రసంగిస్తూ అభ్యుదయం సాధించడానికి కుల సంఘాలద్వారా ప్రయత్నించటం సమంజసమైనదేనని అట్టి సంఘాలు రాజకీయాలలోను, సమాజంలోను దేశాభ్యుదయ నిరోధకమని వారికి సేవిగా యుండరాదన్నారు.

తర్వాత గీత కార్మికుల సంఘ నాయకుడు శ్రీ ఆరెళ్ళ బుచ్చయ్య, ఇ. మధుసూదనరావు ఎం.పి. శ్రీమతి కనకరత్నమ్మ గారలు ప్రసంగించారు.

శ్రీ వాలిశెట్టి పిచ్చిబాబు ప్రసంగిస్తూ పూర్వం నాయీ వృత్తివారు క్షురకర్మపైనే ఆధారపడియుండక అయుర్వేదం, సంగీతం మొదలగు విద్యలలో ప్రవీణులుగా వుండేవారని కాలక్రమాన వీరిలో పాత్రతలేక పోవడంవల్లనూ, విద్య లేకపోవడం వల్లనూ పూర్వం సమాజంలో తమకు గల స్థానంనుండి దిగజారి పోయినారని తెలిపారు-

ఈ మహాసభలకు జిల్లా నలుమూలలనుండి దాదాపు 200 మంది ప్రతినిధులు హాజరైనారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ సభలో పుతో లాల్జి కాంతాపాండు మహాసభ సమావేశ స్థలికి కదలివెళ్ళారు అతడు శ్రీ టి. పాపయ్యగ్రీవాచారిగారే సభకు కాపిచ్చారు. పాల్గొంచబడింది.

మధ్యాహ్నం తీర్మానాలు, ఎన్నికలు జరిగినవి. సాయంకాలం బహిరంగసభలు జరిగినవి. శ్రీయుతులు కం॥ రాం చంద్రమౌళీశ్వర రావు, కా. టి- యస్ మూర్తి, వి-రంగనాయకులు మొదలగు వక్తలు ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ పెన్షన్ ఇబ్బందుల ఎదుర్కొంటున్నది

మునిసిపల్ అభివృద్ధి స్కీములకు సహాయం చేసే విషయమై ముఖ్యమంత్రి వివరణ

కర్నూలు, ఏప్రిల్ 24

ఆంధ్రప్రదేశ్‌లో సర్వీసుల లీనీకరణ ఇంకా పర్యవసానపడక ప్రారంభం కాలేదని దీనివల్ల ఆర్థిక ఇబ్బందులు చేకూరాలలో వ్యత్యాసాలు నిర్మూలన జరుగుతున్నవని ఉన్నవని ఇక్కడ నేడు తెలిపారు.

కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ నడుపుచుండిన పౌరసన్మాన సభకాధ్యక్షత వహించి ఆంధ్రప్రదేశ్ అధికారమైన ఆర్థిక ఇబ్బందుల ఎదుర్కొంటున్నదని ఒకొక్కప్పుడు ఉద్యోగుల చేతనాలు అవసరమైన పరిస్థితి ఏర్పడగలదేమోనన్న భయంగూడా పట్టుకున్నదని అన్నారు. అందువల్ల ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం మునిసిపాలిటీ అభివృద్ధి స్కీములకు ఆర్థిక సహాయాన్ని చేసే స్థితిలో లేదు అని ముఖ్యమంత్రి తెలిపారు.

కర్నూలులో మహిళా కళాశాలను తెరచే విషయమై ప్రభుత్వం ఇందు స్వయంగా పూనుకోలేదని ఎవరైనా ట్రైవేటు మేనేజమెంటు యందుకవస్తే ప్రభుత్వం తగిన బిల్డింగులు ఇచ్చి గ్రాంటును మంజూరు చేయగలదన్నారు.

ఇక వైద్యకళాశాలనూర్చి ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంనుండి జాగ్రత్తలలో దీనిని ప్రారంభించగలదని భారత ప్రభుత్వ సహాయం ఇందుకై వెనువెంటనే అందే అవకాశం లేదన్నా ప్రభుత్వం ముందుకు వస్తున్నదని తెలిపారు.

మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ మహబూబ్ అలీఖాన్ ఎం ఎల్-ఎ ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. ఈ సమావేశానికి అధికారులు, అనధికారులు హాజరైనారు. కర్నూలు నుండి ముఖ్యమంత్రి కడపకువెళ్లారు.

కాష్ట్రంలో మరో పది సిమెంటు ఫ్యాక్టరీలు

ప్రైవేటుపెట్టుబడిదారులకు లైసెన్సులు మంజూరి

హైదరాబాద్, ఏప్రిల్ 24

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమందు మరో పది సిమెంటు ఫ్యాక్టరీలను స్థాపించే నిమిత్తం ప్రభుత్వం ప్రయివేటుపెట్టుబడిదారులకు లైసెన్సు లిచ్చిందని పరిశ్రమల శాఖ ప్రతినిధి ఒకరు నేడు తెలిపారు.

ఈ ఫ్యాక్టరీలన్నీ పూర్తి అయితే సిమెంటు ఉత్పత్తి విదేశాలకు 10 లక్షల టన్నుల అభివృద్ధి కాగలదు. ప్రస్తుతం రాష్ట్రంలో రెండే సిమెంటు ఫ్యాక్టరీలున్నాయి. ఇవి రెండూ కలిసి ఏడాదికి రెండులక్షల టన్నులసిమెంటును మాత్రమే ఉత్పత్తి చేస్తున్నాయి.

ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన సిమెంటును నిరాటంకంగా సమకూర్చుటకు ఒక సిమెంటు ఫ్యాక్టరీ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలోనే యేర్పాటు చేయబడగలదని తెలుస్తున్నది.

సిమెంటులో పరిశ్రమ సంచారాలు, కాగితం ఉత్పత్తులలో కూడా అభివృద్ధి సాధించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ప్రస్తుతం నాలుగు లక్షల టన్నుల సంవత్సరాల ఉత్పత్తి చేస్తున్న సిమెంటు సంచారాల ఫ్యాక్టరీ దేశంలో పెద్దఫ్యాక్టరీగా రూపొందించడానికి విస్తరణ పథకాలు ఆలోచించబడుతున్నాయి.

గుండెజబ్బువల్ల మరణాలు

ఫ్రాన్సులో అధిక్యం

పారిస్, ఏప్రిల్ 24

ఫ్రాన్సులో మరణాలకు గుండెజబ్బు ప్రధాన కారణమవుతున్నది. ఈ వ్యాధివల్లమరణించేవారే ఎక్కువ సంఖ్యలో కాన్పిస్తున్నారు.

గతసంవత్సరం మరణాలు 639409 లో 98రేలు ముఖ్యంగా గుండెజబ్బువల్లనే- గతసంవత్సరం గుండెజబ్బువల్ల 6రేల మంది మరణించి యుండిరి.

లక్నో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షత

ప్రొఫెసర్ కె.ఎ.ఎస్.అయ్యర్ పేరు ప్రతిపాదన

లక్నో, ఏప్రిల్ 24

లక్నో యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కిపైకపుకున్న ఫిజిక్స్ ఆఫ్ అట్మాస్ఫియర్ ప్రొఫెసర్ కె. ఎస్- అయ్యర్‌ను వైస్‌ఛాన్సలర్‌గా నియమించుటకయి ఛాన్సలర్ కు సిఫారసు చేసినది- ఇటీవల సమర్పించబడిన లక్నో యూనివర్సిటీ శాసనం యూనివర్సిటీ కౌన్సిల్ వైస్‌ఛాన్సలర్ పదవికై విశ్రమించగా సిఫారసు చేయాలని కోరుతున్నది-

ఈ విశ్వవిద్యాలయ ప్రస్తుత ఉపాధ్యక్షులు డాక్టర్ రాధాకమల ముఖర్జీ త్వరలో రిటైరవుతున్నారు.

మేజర్ జనరల్ హరికిరత్‌సింగ్

హైదరాబాద్, ఏప్రిల్ 24

మెకానికల్ ఇంజనీరింగ్ డైరెక్టర్ మేజర్ జనరల్ హరికిరత్‌సింగ్ నిజాం కాలేజీ పాంతపు ఇ-ఎమ్-ఇ-యూనిట్లు తనిఖీకి వచ్చారు. ఈరోజు 29 వరకు అంటారు- ప్రాంగాటూల్స్ కార్పొరేషన్ ఇ-ఎమ్-ఇ- స్కూలును తనిఖీ చేస్తారు.

సేవాశ్రయమునకు మార్వినెల విరాళాలు

హైదరాబాద్, 24 4-57

బన్సీలాల్ పేట [illegible] సేవాశ్రయమునకు మార్వినెలలో ఈ క్రింద విరాళాలు చేకూర్చబడిన ఉదార స్వీకరయులచే లభించినవి:

శ్రీ ఎమ్. కెరబ్ కలకత్తా రు. 137, డాక్టర్ శ్రీ॥ వి. రామసుందర్ రు. 100, వజీర్ సుల్తాన్ పొగాకుకంపెని రు. 50, వి. ఎస్. రెడ్డి, రు- 25 శ్రీమతి దారూబాలా రు- 24-96 కె వి- నాయర్ రు 20, శ్రీ రామస్వామి రు. 20, శ్రీ దండు వెంటయ్య రు- 15 6 9, శ్రీ వోగిసెట్టి జానయ్య రు. 15॥ కుమారి వసంతి రాయి రు. 10, శ్రీ ఎ. ఎస్. విట్టల్‌రావ్ రు. 10, శ్రీ వి. కృష్ణమూర్తి రు. 6, శ్రీమతి ఈ వి. కింగ్ రోజ్ రు 3, శ్రీమతి అదిలక్ష్మమ్మ రు. 1; వజీర్ సుల్తాన్ పొగాకుకంపెని వారు అయిదు డబ్బాల సిగరెట్లు, శ్రీకరబుక్కయ్య ద్వారా రు.12 బంగారు వాడి పారస్తుల రెండు సంచుల బియ్యము, పారతజీ కాసజీ మార్ గాయలు, ఒక మిత్రుడు తన సేర్ల బియ్యము, 2 సేర్ల పప్పు, కమలమ్మ జీరా 6½ సేర్ల బియ్యము, శ్రీకరవారి చండ్ అందరికీ ఒకపూట భోజనము, శ్రీ కె వి-నాయర్ తుండ్లు మిఠాయి, ఒకమిత్రుడు 10 గజములలుంగీలు, లాలాగూడ కాంటీన్ 145, అలుగడ్డపోంచాలు, ఆర్-సి-ఆర్సి విద్యార్థి హైదరాబాదు కొండుసంచులగోధుమలు, శ్రీ శైలానందయ్య తండ్లు, శ్రీ ఎల్-లక్ష్మయ్య తండ్లు, సోషియాలిస్ట్ సర్వీస్ అడ్వైజరీ బోర్డు 20 జతల్ల చెన్న సూనె, బంగారు కొండి పేకాటల సంఘము వారు ఒకసంచిబియ్యము, శ్రీ అనంతస్వామి 9 సేర్ల సంచినూనె, శ్రీ దండు ఆనయ్య శ్రీ తెలుకొంటి శాలయ్య, 30 సేర్ల బియ్యము, సుబ్రహ్మణ్యపురంలోని వారు, పేరి అశోక్ పిండిగిర్ని 20 సేర్ల బియ్యము 5 సేర్ల పప్పు, వజీర్ సుల్తాన్ పొగాకుకంపెని ఒక బండిసంచి బాలీపట్టెలు, శ్రీ మేకా సలీల్ దాస్ లడ్డూలు.

శ్రీ ఎం. పి. పాయ్, ఐ. సి. ఎస్; సెలవునుంచి వచ్చి నకుడు వారి కొనియ్యా జోర్డు రెండవ సభ్యుడుగానూ, వాణిజ్యసంఘముల కమీషనరుగానూ వ్యవహరిస్తారు. కొత్త న్యూజోర్డు వాల్లవ సభ్యుడు, భూసంస్కరణలు, ఎస్టేటు కమీషనరు అయిన శ్రీ జఫార్ అహ్మద్, ఐ ఎ ఎస్. కి 1957 మే 1 వ తేదీనుంచి 70 రోజుల సెలవు మంజూరు చేయబడినది.

ఆ ఇదివరలో నటించిన తన్ని చిత్రములకన్న ఇందులో అద్భుతముగా నటించెను.

రాజశ్రీ ఫిలిమ్స్ వారి

దాంపత్యం

కా॥ జి. వరలక్ష్మి, రేలంగి, గుమ్మడి, రాగిణి, జూనియర్ లక్ష్మీరాజ్యం.

మినర్వా
సికింద్రాబాద్.

రాహత్
హైద్రాబాదు.

క్రిష్ణా
హైద్రాబాద్.

చౌదరి
వరంగల్.

శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ Cima విడుదల.

డ్రైవింగ్ లైసెన్సులు

గేస్ట్రాల వరియితి ఒక నెల పొడిగింపు

హైద్రాబాద్, ఏప్రిల్ 24

1939 నం పు భారతమోటారు వాహనాల చట్టంలోని 10, 11 సెక్షన్లను ఇండియా ప్రభుత్వం సవరించింపనీ, దాని నను సరించి [జి. 14-2 1957గల ఆంధ్ర. గెజెట్‌లో] డ్రైవింగ్ లైసెన్సులు రిన్యూయల్ నిమిత్తం లేకుండా మూడేండ్లవరకు అమలులో ఉండగలవనీ, గ్రేస్ లైసెన్సులకుఫీజు రు.11లు, రిన్యూయల్ కు యా. 9 లు అనీ, మోటారు వాహనాల యజమానులకూ, డ్రైవింగ్ లైసెన్సులు పొందినవారికీ తెలియగలందులకై హైద్రాబాదు పోలీసు శాఖకమీషనర్ ప్రకటన జారీచేశాడు. డ్రైవింగ్ లైసెన్సులు రిన్యూచేయించుకొనుటకు అనుమతింపబడిన "గ్రేస్" కాలపరిమితి ఒక నెలకు పొడిగింపబడింది.

1923 వ సం. పు. భారత ట్రేడ్ యూనియన్ల చట్టం క్రింద వాత్తేరు రైల్వే వాగిన్ బిల్డింగ్ కార్మికుల సంఘం నమోదు చేయబడింది. శ్రీయుతులు బి. జి. ఎం.పి. నరసింగరావు, ఎం. ఎల్. పి. టి. లక్ష్మీనారాయణగారలు యూనియన్‌కు అధ్యక్ష, కార్యదర్శులుగా వ్యవహరిస్తారు.

రిస్టువాచ్
రు. 8/- మాత్రమే.

15 జాయల్స్ గల స్విస్ కంపెనీ రిస్టువాచ్ రీ సంవ గ్యారంటీ చెయిన్‌తో సహా రు. 8/- మాత్రమే పోస్టేజి రు. 1/4/- అధికము ఈ పథకమును మా అమెరికన్ సైకిళ్లు & ఫౌంటెన్ కలములు ప్రఖ్యాతి కొలదీ పరిశీలించబడినది.

అంగీకరించని యెడల డబ్బు వాపసు ఇవ్వబడును.

Roman Trading Co,
(G. H.)
P. B. 1817, DELHI.

సాంకేతిక విద్యా సమితి డిప్లొమాలు

అఖిలభారత సర్వీసులకు రిక్రూట్‌మెంట్‌లో పరిగణన

హైద్రాబాద్, ఏప్రిల్ 24

రాష్ట్ర ప్రభుత్వాలు, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌తో సంప్రదించకుండ 1955 సంవత్సరం ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసు [పోటీ పరీక్షల ద్వారా నియామకాలు] నిబంధనలను యీ క్రింది విధంగా కేంద్ర ప్రభుత్వం సవరించింది:-

ఆ నిబంధనలలో, 4 వ. నిబంధన లోని 3వ క్లాజులో, 'అర్హత, సైన్సు లలో పట్టభద్రుడైఉండాలి-' అనే మాటలలో ప్రారంభమై, లేక పొంతాయి విశ్వవిద్యాలయపు [సవరించబడిన కోర్సు] ఎల్.ఎల్.బి-డిగ్రీని పొందిఉండాలి- అనే మాటలలో అంతమైన భాగానికి బదులు యీ క్రింది నిబంధనను చేర్చాలి.

షెడ్యూల్ జాబులా విశ్వవిద్యాలయాలలో ఒకదానిలోగాని లేక టెక్నిండిలోగాని, అర్హత సైన్సు, కామర్సు, వ్యవసాయం లేక సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్ [పెట్రోలియం ఇంజనీరింగ్ సహా] ఇంజనీరింగు లలో పట్టభద్రుడై ఉండాలి- లేదా పొంతాయి విశ్వవిద్యాలయపు [సవరించబడిన కోర్సు] ఎల్-ఎల్-బి-డిగ్రీ పొందియుండాలి. లేక కామర్సులోగాని, లేక సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్, ఇంజనీరింగులలో అఖిలభారత సాంకేతిక విద్యా సమితి వారిచే ఇవ్వబడిన నేషనల్ డిప్లొమానుగాని కలిగియుండవలెను.

వొరోషిలోవ్ ఇండోనేషియా పర్యటన

జకార్తా, ఏప్రిల్ 24

సోవియట్ రష్యాఅధిపతిమార్షల్ క్లెమెంటీ వొరోషిలోవ్ మే 7వ తేదీన ఇండోనేషియాకు రాగలరని ఆ దేశపు రేడియో ప్రకటించింది. వొరోషిలోవ్ ప్రస్తుతం చైనాను పర్యటిస్తున్నారు- వీరు జావా ఉత్తర సుమాత్రా బాలీలకు కూడా తమ 19 రోజుల ఇండోనేషియా పర్యటన సందర్భంలో వెళ్ళగలరు.

నవనమాజ నిర్మాణోద్యమం

భూదానవిశిష్టతపై ప్రవచనాలు

చర్లపల్లి, ఏప్రిల్ 24

రాజంపేట తాలూకాలో భూదాన సామూహిక పాదయాత్ర కార్యక్రమ సందర్భాన చర్లపేట శ్రీ నిజాం సంద ఆశ్రమంలో శ్రీ సుత్తా వెంకట్ రావు నాయుడుగారి అధ్యక్షతన కార్యకర్తల సమావేశము జరుపబడినది.

అధ్యక్షులు శ్రీ వెంకట్రావు నాయుడుగారు మాట్లాడుతూ భూదాన యజ్ఞ విశేషాలు - భూమిదానంలో - ప్రారంభించిన ఉద్యమం క్రమంగా విప్లవస్ఫూర్తితో సమాజ జీవితాన్ని పునర్నిర్మించే మహత్తరమైన ఉద్యమంగా ఎలా రూపొందింది వివరించి, కార్యకర్తలు చిత్తశుద్ధితో - దీక్షతో ఉద్యమాన్ని ఫలప్రదం చేయాలని ఉద్బోధించారు.

తర్వాత శ్రీ రావులమూరి రెడ్డిగారు ఉద్యమ విశిష్టతను - ప్రచలితంగా వలసిన అవశ్యకతను గురించి వివరించేశారు. "మహాసాగరమంత ఈ కార్యక్రమంలో-ఈ నాడు జరిగినకృషి చాల కొద్దిగగనిపిస్తుంది. కాని క్రాంతి విప్లవకం కావడానికి ఎంతో కాలం పట్టదు. స్వరాజ్యం వచ్చినవాడు ప్రజాసహకరణ లేమిలాభంకూడిందో తెలిసినట్లే లేక పోయారు. స్వరాజ్య ఫలితంగా నేడిట్టి నవనమాజ నిర్మాణోద్యమం జరుగుతోంది- నిజమైన స్వరాజ్య ఫలితం యిదే! ఈ నాటి అవసరమిదే ఉద్యమం. నిజమైనతంతా తుండనడానికిట్టి సందేహం లేదు. కార్యకర్తల్లోని ఉత్తేజం, ఉత్సాహం ఎంతెంతగా వృద్ధి చెందుతుందో అంతగా ఉద్యమం ఈ నాడు వ్యాపిస్తుంది" అన్నారు.

సమ్మట చిత్తూరుజిల్లా లోక సేవక్ శ్రీ వి. కె రామారావుగారు మాట్లాడుతూ కార్యకర్తలు యాత్రల్లో అనుసరించదగిన పద్ధతుల గురించి ముచ్చటిస్తూ- త్రికరణశుద్ధిగా కార్యకర్తలు తమ కార్యంలో నిమగ్నులు కావాలన్నారు. కార్యకర్తల నిత్యజీవితములో విశుద్ధపర్తన అవసరమంటూ అట్టివారివిశుద్ధపర్తనే ప్రజల్లోఉద్యమ విశిష్టతను పెంపొందింపగలదన్నారు.

పిమ్మట శ్రీ వీరప్పకొమ్మాలుగారు వి. కొంగటంపల్లి గ్రామంలో అభినయించిన పొలంలో నవోదయ పద్ధతులపై ఆదర్శ గ్రామ నిర్మాణ విషయమై ఇంకా పరమా పేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోను యితరసంస్థలతోను, అరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను గురించి తెలియజేశారు.

20వ తేదీ నవోదయ పద్ధతులపై ఆదర్శ గ్రామ నిర్మాణ విషయమై - ప్రభుత్వ సహాయాన్ని గురించి పరిశీలించుటకు తరలివెళ్లారు శ్రీ ప్రభుదాసుగారు చర్లపేట వచ్చారు. భూదాన కార్యకర్తలు వి. వీరప్ప న్నా ని ఎ. రామచంద్రారెడ్డిగారలు శ్రీ నుడ్లనరసింహారెడ్డి శ్రీ దరూరు వెంకటయ్యగార్లు తదితరులు కొంటగా గానవలసిన భూమిని పరిశీలించారు- ఆదర్శగ్రామ నిర్మాణ విషయంలో ప్రభుత్వ సహాయ సహకారాల అవసరాల వివరాలు వారికి తెలియజేయబడినవి-

హైహిందీ గ్రంథాలయ వార్షికోత్సవము

కిలాపూరం, ఏప్రిల్ 24

21-4 1957 వ తేదీన శ్రీ డా॥ చేబ్రోలు సుబ్రహ్మణ్యశర్మగారి అధ్యక్షతన స్థానిక హైహిందీ గ్రంథాలయ ద్వితీయ వార్షికోత్సవ సమావేశము జరిగెను- శ్రీ వి-వి- సుందరరావు గారు ప్రారంభోపన్యాసం చేసారు- ఈ జనవరి విశదముగా సూచన కార్యవర్గము ఎన్నికయినది:

అధ్యక్షులు : శ్రీ సూర్యాదేవ సర్వేశ్వరయ్య, ఉపాధ్యక్షులు శ్రీ శ్రీ కావ్యం, రంగాచార్యులు, ప్రధాన కార్యదర్శి శ్రీ చాల్లేటి రామశర్మ, సహాయ కార్యదర్శి శ్రీ కాగ లక్ష్మయ్య, సంయుక్త కార్యదర్శి శ్రీ పెదమాండ్ల యాదగిరి, కోశాధికారి గారి వెట్టిసాయన్న, గ్రంథపాలకులు శ్రీ పి. పుల్లయ్య ఇంకా ఏడుగురు సభ్యులు ఎన్నుకోబడినారు.

ఈ కార్యవర్గము ఒక పోషకసమితిని కూడా ఎన్నుకొన్నది.

తర్వాత కవిసమ్మేళనము జరిగెను- శ్రీ వి- శ్రీనివాస్ మొదలుగాగల కవులు కవులు కావ్యగానంచేసి సభికుల సుయోగ్యత లూగించిరి- శ్రీ అధ్యక్షులవారి ఉపన్యాసానంతరం శ్రీ రంగాచార్యుల కృతజ్ఞతలతో సమావేశము ముగిసెను.

బహుజన సుబోధకమైన భాష

శ్రీరామ్ బాబు సక్సేనా

భాష బహుజన సుబోధకమైనదిగా ఉండాలంటే, అది సరళంగాను పరిస్ఫుటమైనదిగానూ సూటిగా శ్రోతల హృదయానికి హత్తుకొనేదిగానూ ఉండాలి- అస్పష్టమైన భావాలను, జటిలమైన పద సంఘటనలను పరిహరించాలి- చిత్రణ నిగూఢంగా కాకుండా కళ్ళకు కట్టినట్లు ఉండాలి. గ్రామీణ ప్రాంతాలలో వాడుకలో ఉన్న సూక్తులు జానపదులు, సామెతలు విరివిగా ఉపయోగించాలి. గ్రామీణులు నిరక్షరాస్యులా లేదా జ్ఞానశాలురు కదుగుతూ మాత్రమే తమవినవారూ అయి ఉండటంచేత, మనం ఉపయోగించే భాష వారి రకితకమైందిగా ఉండకుండా చూసుకోవాలి. అయితే అట్లా అని భాష మొరటుగానూ, రసహీనంగానూ ఉండాలని కాదు- గ్రామీణులకుఉపాత్తమయిన భాషలో కూడా పరిచయం కల్పించాలి- అంటే ఇది అంచెలవారీగా జరుగవలసిన కార్యక్రమం- సమర్థులైన పరిశీలకులు అవసరపడ పాఠకులను సమీక్షించి, ఈ కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలో నిర్ణయించ వలసి ఉంటుంది- ఇది ఏకూ త్రం సులభమైన పని కాదు, ఆకాశవాణి అధికారులూ, ఈ సమస్యకట్ల ఆసక్తిగల యితరులూ ఈ లక్ష్యాన్ని సాధించడానికి సర్వశక్తులా కృషి చేయాలి.

పేపర్ ఇంగ్లీషులో వలెనే, కొన్ని ప్రాథమిక పదాలను సంకలనం చేయాలి- గ్రామీణ ప్రాంతాలలోని శ్రోతల నిమిత్తమూ, పారికంపే కొద్దిగా విద్యావంతులైన పట్టణ ప్రాంతాలలోని శ్రోతల సామాన్యం నిమిత్తమూ, రచనలను రూపొందించడంలో రేడియోకు వాడుకగావాడే కళాకారులకు తగుశిక్షణ యివ్వాలి. పండితులలోనూ ఉపాధ్యాయుల లోను ఇట్టి రచనా వ్యాసంగం సాగించగల శక్తి ఎవరికిఉందో కనిపెట్టడానికి నిరంతరం అన్వేషణ సాగిస్తూ ఉండాలి- ప్రజా సామాన్యం ఎప్పుడూ ఒకే స్థాయిలో ఉండదు; క్రమగతిని వికాసం చెందుతూ ఉంటారు. అందువల్ల ఎప్పటికప్పుడు వారిస్థాయి ఎట్టిదో గుర్తించి ఆ స్థాయికి అనుగుణ్యమయిన సాహిత్యాన్ని అందజేస్తూ ఉండాలి- ఏ ప్రాంతంలో నైనా పేర్వేరు రూపాలలో భాషలు కొన్ని ఉన్నట్లయితే, ఆ ప్రాంతానికి ఒక సర్వ సామాన్యమయిన భాషను రూపొందించాలి- శ్రోతా సామాన్యం అంటే గ్రామాలలోని పైరాంగం, పట్టణాలలోని పారిశ్రామిక కార్మికులు అని అర్థం చెప్పుకోవచ్చును-

ప్రసంగాలలో వైవిధ్యం ఉండాలి; అందరి అభిరుచులకు అనురూపమయిన అయా రకాల ప్రసంగాలను శ్రోతలకు తరచుగా వినిపిస్తూ ఉండాలి- సాంప్రదాయకంగా వస్తున్న రకరకా విభాగాలను పరిహరించ కూడదు; నీతి నియాయితీలను గరిపే కథకథనం, గేయాలు ఉద్బోధలు అంటే జనప్రతులు ఇవ్వజేసి చెవిలోనుకుంటారు- ఈ ప్రసంగాలు మేధకంటే హృదయానికి ఆకర్షకంగా ఉండేటట్లు చూడాలి- జీవితంలో ఉత్సాహాన్ని, దేశాభ్యుదయం కంటవర్ల ప్రజాశ్రేయస్సు, కమ్యూనిటీ ప్రాజెక్టులవంటి ప్రభుత్వ కార్యకలాపాలపై ఆసక్తి రేకెత్తించేవిగా ఉండాలి- ఒకవంక శ్రోతలను వినోదం కలిగిస్తూనే, సారస్వతం సర్వజనాదరణీయమయేట్టు చూడాలి- రేడియో శ్రోతలు ఒక్కొంక చెవులు చేసుకొని వింటూరేగాని కాదు కళ్ళతో ప్రత్యక్షించి చూడవలసినదేమీ ఉండదు- ఆకాశవాణి అధికారులు ఈ దృక్పథంతోనే కార్యక్రమాలను తయారు చేస్తున్నారు గాని యింకా క్రమబద్ధంగా తీవ్రంగా యింకను కృషిచేయవలసి ఉంటుంది.

సమర్థులయిన పండితులు ఆకాశవాణి ప్రతినిధులతో కూడిన ఒక సంఘాన్ని నియమించి, ఈ మహత్తర లక్ష్యసాధనకై తగినకార్యక్రమాన్ని వారిచేత తయారు చేయించడం యుక్తమనిపిస్తుంది-

అణుప్రయోగాలు

ప్రధాని అభిప్రాయానికి రాజాజీ సమర్థన

మద్రాస్, ఏప్రిల్ 23

అణ్వస్త్రాలు అణు ప్రయోగాలన్నిగాంచి ప్రపంచ వాతావరణాన్ని కలుషితం చేయడం న్యాయసమ్మతమా అనే అంశాన్ని న్యాయాధికారులు సమగ్రంగా పరిశీలించాలని ప్రధాని నెహ్రూ చేసిన సూచనను శ్రీ సి. రాజగోపాలాచారి అభ్యర్థించారు-

ఈ ప్రయోగాలన్ని నిలిపివేయించే శక్తి ఒక ప్రధాని నెహ్రూకే ఉందని రాజాజీ అన్నారు. "ప్రధాని ఈ విషయంలో విజయాన్ని సాధిస్తే మనం విజయం సాధించినట్లే, అణ్వస్త్రాలు మన దేశానికేగాక మొత్తం అన్ని దేశాలకు సేవచేసిన వారవుతారు" అని రాజాజీ అన్నారు.

శ్రేణులు తమ విషయంలో ప్రధానితో సహకరించాలని ఆయనవిజ్ఞప్తి చేశారు.



నేటి రాత్రి నేటి రాత్రి

సెల్వకోటి వారి

"స్వయం ప్రభ"

(తెలుగు)

కా॥ జూనియర్ శ్రీరంజని, రాజసులోచన, అమర్‌నాథ్ సి. ఎస్. ఆర్, చలం, ముక్కామల, శివరావు;

రీగల్ హైద్రాబాదు.

నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

శుక్రవారం [26-4-57] గొప్ప విడుదల.

సాదిక్ ప్రొడక్షన్సు

"ఛూమంతర్"



కా॥ శ్యామ, అనికాదుహ, జాగిర్‌దార్, సుంజ, జానివాకర్.

సంగీతం: ఒ. పి. నాయర్. దర్శకత్వం. యం. సాదిక్.

మనోహర్ సికింద్రాబాదు.

శ్రీరామ్ పిక్చర్స్ రిలీజ్. Trupix

రేపే సా॥ 2-30 గంటలకు గొప్ప విడుదల.

వచ్చిని సంసారాలలో చిచ్చుపెట్టే పెద్దరికాలకు స్వస్తిచెప్పాలని సాటిచెప్పే సారధి చిత్రం.

(తెలుగు)

కా॥ అంజలి- జగ్గయ్య- రేలంగి- గిరిజ- పెరుమాళ్ళు- డా॥ గోవిందరాజులు.

నిర్మాతలు:- సి. వి. ఆర్. ప్రసాద్. దర్శకత్వం.- తాపిచాణక్య. నృత్యములు. రాగిని.

ఒకే వర్యాయము:

దీపక్ మహల్ హైద్రాబాదు. | ప్యారమౌంట్ సికింద్రాబాదు. | రాజరాజేశ్వరి వరంగల్.

నవయుగ రిలీజ్.

[Cima]

హందర్ద్ దవాఖాన (నకిలీ) డిల్లీ

సాధారణ 2-80
స్థానిక పెట్టులు మినహా

అహ్మద్ అండ్ కంపెని డిస్ట్రిబ్యూటర్స్

హమ్‌దర్ద్ దవాఖాన, (ట్రస్ట్) ట్రూప్‌బజార్ హైద్రాబాద్.

ప్ర[illegible]

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు — [illegible] విస్తృతసేవ ఉద్యోగములు— దరఖాస్తులు కావలెను

ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ ఎక్స్టెన్షన్ సర్వీస్ బ్లాకులకొరకు 90 విలేజ్ లెవల్‌వర్కర్లకొరకు (పురుషులు మాత్రమే) 1957 సం॥ మే 6 వ తేది వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి ఎన్నుకొనబడిన అభ్యర్థులు టెక్నిక్ వ్యవసాయములో 12 మాసములున్నూ, అటు పిమ్మట విస్తరించే పద్ధతులలో (ఎక్స్టెన్షన్ పద్ధతులలో) 6 మాసములున్నూ శిక్షణ పొందవలెను శిక్షణ తృప్తికరముగా ముగిసినపిదప, అభ్యర్థులను ఖాళీలు వచ్చినప్పుడు విలేజ్ లెవల్‌వర్కర్లగా నియమింపబడుదురు

యోగ్యతలు — మెట్రిక్యులేషన్‌లో ఉత్తీర్ణులై కాలేజి కోర్సునకు అర్హత కలిగిన అభ్యర్థులు గాని లేక ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇరువు మినిస్టీరియల్ సర్వీస్ పరీక్షకు కూర్చొనుటకు కావలసిన కనీసపు విద్యాయోగ్యతలు గాని కలిగియున్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు పెట్టుకొనవలెను వీరు తెలుగుభాష చదివి, వ్రాయుటలో జ్ఞానముకలిగి యుండవలెను మిగతా విషయములు మామూలు ప్రకారమే ఉండుటయేగాక తెలంగాణ జిల్లాలల్లో 15 సంవత్సరముల పాటు నివసించియున్న అభ్యర్థులకు ప్రాముఖ్యము

వయస్సు — 1957 సం॥ మే 6 వ తేదీ నాటికి 18 సంవత్సరముల వయస్సు పూర్తిచేసి యుండవలెను మరియు పిరికి అదే తేదీకి 30 సంవత్సరముల వయస్సు పూర్తికాకుండా వుండవలెను మిలిటరీ అభ్యర్థుల విషయములో ఎలా కైతేనేమి వారు మిలిటరీలో చేసిన సేవగాక అనంతరమున్నయెడల అనుగ్రహముచే యివ్వబడిన మరియొక 3 సంవత్సరములు వారి వయస్సులో రియాయతి ఉంటుంది

ఇన్‌టర్వ్యూ (సమావేశము) — దరఖాస్తులు పెట్టుకొన్న అభ్యర్థులు ఎన్నికకమిటీ ముందర ఉ॥ 10-0 గంటలకు గవర్నమెంటు ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంటుశాఖ కార్యదర్శిగారి కార్యాలయములో వారికి చెందిన జిల్లాల ఎదుట సమావేశపరిచిన తేదీలయందు హాజరు కావలెను ఈ కలయిక ఎన్నిక సదుపాయము కొరకు చేయబడినదిగాని, శిక్షణ పొందినతరువాత ఎన్నుకొనబడిన అభ్యర్థులను ఉద్యోగములో నియమించుటకొరకు కాదు

జిల్లాలు	తేది
నిజామాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, ఆదిలాబాద్, అండ్ నల్గొండ హైదరాబాద్, మెదక్, కరీంనగర్, మరియు ఖమ్మంమెట్	10 5 1957
శ్రీ కాకుళము, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, అండ్ కృష్ణ	11-5-1957
గుంటూరు నెల్లూరు, కర్నూలు, అనంతపురము, కడప, చిత్తూరు	12 5-1957

ఇన్‌టర్‌వ్యూకొరకు అభ్యర్థులు చేసిన ప్రయాణపు ఖర్చులు ఇవ్వబడవు ఇన్‌టర్‌వ్యూకొరకు వేరే ప్రత్యేక సూచన ఉండదు

షరతులు మరియు నియమములు — ఎన్నుకొనబడిన అభ్యర్థులు శిక్షణ తృప్తికరముగా పూర్తిచేసి, విలేజి లెవల్‌వర్కర్‌గా నియమింపబడినప్పుడు, మామూలు అలవెన్సులుగాక నెలకు శాశ్వతిక స్కేలు రు 45-3 60-2 100 లో జీతము ఇవ్వబడును నియుక్తమైన పని నతిక్రమించిన అభ్యర్థులు నెలకు రు. 100-5-120/ జీతము గల సెలెక్షన్ గ్రేడ్‌కు ప్రమోషన్ చేయబడుదురు

శిక్షణకోర్సులకు నియమితులైన అభ్యర్థులకు వ్యవసాయపు టెక్నిక్ శిక్షణశాలయందు నెలకు రు 30/- లున్నూ, విస్తరించేయు వర్గముల శిక్షణశాలయందు నెలకు రు 50/- లున్నూ స్టయిపెండు ఇవ్వబడును

* టెక్నిక్ వ్యవసాయములో శిక్షణకొరకు ప్రవేశించిన ఒక నెల తరువాత శిక్షణపొందిన అభ్యర్థులు చేసిన అభివృద్ధిని చూసి, స్క్రీనింగ్ కమిటీవారు పనికిరాని అభ్యర్థులను తీసివేయుదురు

ఎన్నుకొనబడిన అభ్యర్థులు అపాయింట్‌మెంట్ చేయబడిన తరువాత విలేజ్ లెవల్‌వర్కర్లుగా నాలుగు సంవత్సరములకు తక్కువ లేకుండా పనిచేయవలెను

అభ్యర్థులు, శిక్షణ కేంద్రములలో చేరునప్పుడు, గవర్నమెంటుచే నియమింపబడిన నియమితఫారములో తాము, తమ తల్లిదండ్రులు లేక గార్డియన్‌లు కలసి శిక్షణశాలయందు అభ్యర్థులకు యిచ్చిన స్టయిపెండును అభ్యర్థులు శిక్షణ కాలమధ్యలో గాని లేక శిక్షణశాలను తృప్తికరముగా ముగించిన తదుపరి నాలుగు సంవత్సరములలో గాని వదలివెళ్ళినయెడల, సదరు స్టయిపెండును ఒంటరిగా గాని లేక జాయింటుగా గాని తిరిగి చెల్లించుటకు బాధ్యులమని ఒక ఒడంబడికను అనులుణరుపవలెను

దరఖాస్తులు — దరఖాస్తులు సాధారణ కాగితము మీద ఈ క్రింది సూచనలు కలిగియుండవలెను

(1) అభ్యర్థిని పూర్తి పేరు
(2) ,, తండ్రిపేరు
(3) ప్రస్తుతపు అడ్రసు
(4) ఇంటి అడ్రసు
(5) పుట్టిన తేది స్థలము
(6) విద్యాయోగ్యతలు:- 15 సం॥ ల వయస్సు నుండి చదివిన కాలేజీలు, సంవత్సరములు, పాఠశాలలు, సంవత్సరములు తెలుపవలెను
(7) క్రిందటి 5 సంవత్సరములలో, అభ్యర్థి ఒక సంవత్సరము కంటే ఎక్కువకాలము ఉన్న అడ్రసు
(8) ఉద్యోగము ఇదివరలో చేసినయెడల వాటి వివరములు, ప్రతి అభ్యర్థి గవర్నమెంటు ట్రెజరీలో గాని లేక స్టేట్ బ్యాంకులో గాని రు 2/- లు ఈ క్రింది హెడ్ ఆఫ్ అకౌంటుకు జమకట్టవలెను

"కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుల తరపున యల్ ఐ ఎ నమూనా నేషనల్ ఎక్స్టెన్షన్ సర్వీస్ అండ్ లోకల్ డెవలప్‌మెంట్ వర్క్సు (ఎ) కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు (బి) ఇతర ప్రాజెక్టులు" ఇట్టి జమ బాలాను దరఖాస్తుతో జతపరచి పంపవలెను నిమ్నజాతి, కొండతరగతి, లేక వెనుకబడ్డ తరగతికి చెందిన వారమని చెప్పుకొనే ప్రతిఅభ్యర్థి వారి దరఖాస్తులో ఈ విషయము స్పష్టముగా తెలుపవలెను ఈ తరగతికి చెందిన అభ్యర్థులు ఫీజు చెల్లి చవనవరములేదు దరఖాస్తులు అసిస్టెంటు గవర్నమెంటు కార్యదర్శి, ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ శాఖ, హైదరాబాద్-(4) అడ్రసుకు పంపవలెను

రూపొందించబడిన యోగ్యతాపత్రముల నకళ్ళు మాత్రమే జతపరచి పంపవలెను,

దరఖాస్తులలో పైన చెప్పబడిన వి సమాచారము గాని లేని యెడల అట్టివి నిరాకరింపబడును

అడిషనల్ డెవలప్‌మెంట్ కమీషనర్ అండ్ కార్యదర్శి.

[illegible]

హైద్రాబాద్

411 0 మీటర్లు (730 కిలోసై)

శుక్రవారం, ఏప్రిల్ 26

ఉ॥ 6-50 సుప్రభాత (రి) కార్యక్రమము వివరణ, 7 00 కె వా; 7 15 కె ఉడ్మీనారాయణశాస్త్రి వయోలిన్, 7 45 క-వా, 8 00 అం వా, 8 15 హిం వా, 8 30 గాత్రసంగీతం 8 45 మహమ్మద్ ఘుల్లాః బృందం, 9 00 ప్రసార సమాప్తి

మ॥ 12 30 కిళ్, భ జ గ (రి), 12 50 మ వా, 1 00 శ్రీసంసార్, 1 45 నరోజ్ (రి), 1 50 కె వా, 2 00 ప్రసారసమాప్తి

సా॥ 5 30 మహమ్మద్ ఘుల్లాః బృందం, 5 40 విశాఖసంగీతం (రి), 5 45 హిందూస్థానీ సంగీత కచేరీ, 6 00 స్థానిక ప్రకటనలు, 6 05 ప్రాంతీయ వార్తలు, 6 15 అంజా పెర్ల్ 5:ఖయాల్‌పూర్వి, 6-30 గాయకి ఎం కిశోరి బి శంకరేశ్వర్లు, 7 00 కె-వా, 7 15 గ్రామ సీమ కిశోరి బి శంకరేశ్వర్లు, 7-30 డి కె పట్టమ్మాళ్, 9 00 అం వా, 9 15 ఉ వా, 9 30 గాత్ర సంగీతం, 10 30 ప్రసార సమాప్తి

విజయవాడ

357 1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6 30 సుప్రభాతం, 6 35 వసార విశేషాలు 6 40 భక్తిరంజని (ఎ రి), 7-00 కె వా, 7 10 కె లక్ష్మీనారాయణ శాస్త్రి: వయోలిన్ 7-45 గాత్రకచ్చేరి భజనావళి 8 00 అం వా 8-15 ప్రసారసమాప్తి

మ॥ 12 30 పి పజ్జావతి 1-00 కీరవాణి (రి), 1 30 వాద్యసంగీతం (రి) 1 40 హిం వా; 1 50 కె వా 2 00 వయోలిన్ త్రయం: నిలయ విద్వాంసులు 2 30 ప్రసార సమాప్తి

సా॥ 5 30 మలన కింపోదలు: నాదస్వరం 6 00 స్థానిక ప్రకటనలు, వాతావరణము 6 05 ప్రాంతీయ వార్తలు 6 15 గ్రామస్థుల కార్యక్రమము 7 00 కె వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7 30 డి కె పట్టమ్మాళ్ 9 00 అం- వా 9 15 మారు వరాణయం నాటిక రచన: టి పి జ్ఞానప్రసూన 9-30 సుగమ్ సంగీత్ (ఎ.రి) 9 50 వాద్య సంగీతము (రి) 10 00 కంభం పాటలక్ష్మీనారాయణ కా శ్రీ వయోలిన్ 10 30 ప్రసార సమాప్తి

[illegible]

నాగేశ్వరరావుగారి [illegible] కమీషన్ ఏజంటు

పెట్రోల్ నం 4911

(కలాన్ రోడ్లు)

హైదరాబాద్, 24 4 1957

[illegible]	50 8 0 54 0 0
[illegible]	54 0 0 57-0 0
సాంబన్లు [illegible]	62-0-0 65 0 0
సాంబన్లు [illegible]	
నూకలు	33 0 0 43 0 0
వరంగల్ సాం [illegible]	
వరంగల్ సాం [illegible]	63 0 0 66 0 0
కందులు పెద్దవి	43 10-0 45 4 0
కందులు చిన్నవి	39 8 0 41 12-0
మినుములు	59-0-0 60 8-0
పెసలు	42-8-0
శెనగలు	32 0-0 38 0 0
నల్లశెనగలు	42-8 0 48-8 0
కర్రశెనగలు	41 8 0
మిరపకాయలు	100 0 0 140 0-0
పసుపు	46 0 0 48 0-0
పెనట్సు	46-9 0
అల్లిగడ్డ [illegible]	12-0-0 14 0 0
చింతపండు [illegible]	32-0 0 38 0-0
నెల్లపుప్పులు	100 0-0 120 0 0
ఇలాచీలు [illegible] (సం॥ 1 3)	
[illegible] (సం॥ 1 3)	95 0 0
పెద్దకరంపపట్టు	58-0-0
చిన్నకరంపపట్టు	52 8 0 55 0 0
[illegible]	52 0 0
పెసర పప్పు	62 0 0 65 0 0
మినుప పప్పు	82 0-0 84 0 0
ఆవపిండి	48-0-0
పుదీనలు	24 5 0
ఆముదాలు	73 0 0 73 2 0
[illegible]	
అల్లం	1 8 0 2 0 0
పెద్దగడ్డ	4 0 0 7-0-0
తెలుగడ్డ	8-10 0
[illegible]	
[illegible]	120-0 0 130-0 0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయబడినవి- గిట్టిన పరుగులు పంపబడుచు తెప్పించుకో వచ్చును

వరంగల్లులో జొన్నలు ఖాజీపేటలో పొగాకు పరిశోధనా కేంద్రాలు

ద్వితీయ ప్రణాళికాకాలంలో ఏర్పాటుకు ఆలోచిస్తున్నట్లు శ్రీ ఐ. జె నాయుడు వివరణ

(మా విలేఖరి)

వరంగల్, ఏప్రిల్ 24

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 47 వేల రూపాయలు వెచ్చించి జొన్నల పరిశోధన కొరకు ప్రాంతీయ కేంద్రాన్ని వరంగల్లులో నెలకొల్పడానికి, వరంగల్లుజిల్లాలోని పరకాలలో పంటలకు కాలే చీడ పురుగుల నిరూపణకొరకు పథకాన్ని ఒక లక్ష రూపాయలు వెచ్చించి అమలు చేయుటకు, 89 వేల రూపాయలు వెచ్చించి పొగాకు పరిశోధనా కేంద్రాన్ని ఖాజీపేట (వరంగల్లు) లో నెలకొల్పడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ ఐ జె నాయుడు విలేఖరులతో సూచిస్తూ చెప్పారు

శ్రీ ఐ జె- నాయుడు అధ్యక్షత జరిగిన రైతు ప్రతినిధులు, వ్యవసాయ శాఖోద్యోగుల సమావేశంలో రైతులకు విత్తనాలు, ఎరువులు, గోదాముల నిర్మాణము వ్యవసాయ దాడులకు అప్పులిచ్చే పద్ధతి మొదలగు అంశములు చర్చింపబడ్డాయి-

వ్యవసాయ దారులకు ట్రాక్టర్ల సంఘ చేయుటంలో వాటి అడ్డా ఆంధ్ర ప్రాంతంకన్న ఇచట అధికంగా యున్నందున దానిని తగ్గించాలని జిల్లా కాలూరా కేంద్రాలలో నాలుగైదు ట్రాక్టర్లుగల కేంద్రాలను నెలకొల్పాలని సూచనలు చేయబడ్డాయి-

రైతుల ప్రతినిధులు, వ్యవసాయోద్యోగులు, రెవిన్యూశాఖ ఉద్యోగులు సభ్యులుగాగల "నీటి పారుదల సలహా సంఘం" నెలకొల్పాలనికూడా సూచనలు వచ్చాయి

శ్రీ నాయుడు మార్కెటు సూచనలు మాట్లాడుతూ సభ్యుల సమావేశములో వ్యక్తంగిస్తూ మార్కెటులో త్రాగే నీటికొరకు తీర్చడానికి తగిన ప్రాథమిక సౌకర్యాలు కల్పించుటానికి త్వరలోనే పూనుకొనగలమని చెప్పారు ఈ సమావేశంలో మార్కెటు కమీషన్, అస్తిదారు కమీషను మొదలగు ఖర్చుల విధ్రయ దారులకుండి వసూలుచేయుటకన్న ఆంధ్రప్రాంతంలో వున్నట్లు ఇచటకూడా కొనేవారి నుండి వసూలుచేసే పద్ధతులు కూడా చర్చింపబడినవి- మార్కెటు సభ్యులు, అధ్యక్షులు ఎన్నికల పద్ధతిని మార్చాలని ఆంధ్రప్రాంతంలో వున్న పద్ధతులే ఇచ్చటకూడా అనుసరించబడాలని సమావేశంలో భావించబడింది

నాందేడు ఆంధ్రసమితి

నాందేడు, ఏప్రిల్ 24

రాష్ట్రశాసనసభ్యుడు శ్రీ కలూరి చంద్రమౌళి 21వ తేదీన నాందేడు పర్యటనకు వచ్చినారు- స్థానిక ఆంధ్ర సమితి వారి యాజమాన్యమున నడుపబడే ఆంధ్రామిషిల్ స్కూలును సందర్శించి కార్యకర్తలతో సమావేశించి ఉపయోగకరములైన సలహాలనిచ్చిరి- శ్రీ వి దేశముఖ్ తహశీల్దార్ ప్రెసిడెంటు, నిటి మునిసిపాలిటీ, డా॥ బాల్లింగే, శ్రీ విద్యాసాగర్, శ్రీ శంకర్ లాల్, అధ్యాపకులుగార్లు తదితర ప్రముఖులు పాల్గొనిరి

మునిసిపాలిటీ వారిని స్థలమునిచ్చి యా, ధనసహాయము చేసియా పాఠశాలను ఉన్నత విద్యాలయముగా మార్చుటకు చేయవలె నన్నారు శ్రీ చంద్రమౌళిగారు నాకిచ్చి పనిచేసిం

పిడుగుపాటు

హైదరాబాద్, ఏప్రిల్ 24

తిరుమలగిరి మెయిన్‌రోడ్డులో ఇ ఎమ్- ఇ సెంటరువద్ద 22 వ తేదీన పిడుగుపాటువల్ల ఒకచెట్టు పూర్తిగా కాలిపోయినది-ఇదిఎలక్ట్రిక్ కేబుల్స్ మీద పడటంవల్ల అవి కూడా కరిగిపోయినవి- ఈ ప్రాంతంలోని కాలాపెట్టి ఫోన్ కనెక్షన్లు కూడా దెబ్బతిన్నవి-

---

హైద్రాబాద్ కోఆపరేటివ్

ప్రెస్ ఉద్యోగుల యూనియన్ 1926 ఇండియన్ ట్రేడ్ యూనియన్‌ల చట్టంక్రింద నమోదైంది- దీని కి పి లక్ష్మీనారాయణ అధ్యక్షుడు, ఆర్- వెంటయ్య ప్రధాన కార్యదర్శి

ఆంధ్రలోని పన్నెండు బ్లాకుల పురోగమనం

ఫిబ్రవరి నెలలో ప్రజలనుండి రు. 1,68,018 వసూలు

హైదరాబాద్, ఏప్రిల్ 24

ఆంధ్ర ప్రాంతంలో నార్మలైజ్ చేయబడిన 12 బ్లాకులలోనూ అభివృద్ధి పథకాల అమలులై ప్రజల సంకల్పంగా 1957 ఫిబ్రవరి నెలలో రూ 1,68,018 వసూలు అయినవి ఈ కాలంలో ప్రభుత్వం ఖర్చుచేసిన సొమ్ము రూ 37,354 కంటే ఇలా వసూలుకావడం విశేషమేకుండా, యీ 12 బ్లాకులలోని గ్రామీణులనుండి యీ నెలలో రూ. 1,37,390 నిలవగా వసూలు చేయబడ్డాయి వారికి 766 మంచి పెట్టెలు మంచిపెట్టబడ్డాయి 1957 ఫిబ్రవరిలో యీ బ్లాకులలో జరిగిన కృషినుండి స్థానికంగా, అభివృద్ధి శాఖ సమర్పించిన నివేదిక ప్రకారం లక్ష్మీనరసాపురం, గొల్లపాలెములలోనూ, రాయవరం బ్లాకులలోనూ మొత్తం 3 గ్రామ నాయకుల శిక్షణా శిబిరాలు నడపబడినవి వాటిలో మొత్తం 122 మంది గ్రామీణులకి శిక్షణ యివ్వబడింది వారిలో 12 మంది స్త్రీలు వున్నారు ఒక పశు ప్రదర్శనము, ఒక పస్తు ప్రదర్శనము, ఒక మేలా — ప్రదర్శనము కూడా నిర్వహించబడినవి- ఆంధ్రప్రాంతంలో నార్మలైజ్ చేయబడిన యీ 12 బ్లాకులాయవరం, కపిలేశ్వరపురం, పోడవరం, పిఠాపురం, గొల్లప్రోలు, సామర్లకోట, గొల్లపాలెం, కిర్లంపూడి, ఎమ్ డి పరకం, నందిగ్రామ, చెన్నూరు, పైడిపూలలో జరిగిన కృషిని గురించిన నివేదిక ప్రకారం 21,555 మణుగుల ఉత్తమవిత్తనాలు, 63 691 మణుగుల రసాయన యెరువులు, 760 అధునిక పరికరాలు పంచిపెట్టబడినవి- 16,694 ఎకరాలలో సాగు పద్ధతి పరిసాగు క్రమేణ పెట్టబడింది 3,073 ఎకరాలు సాగుక్రింద కేటాయించినవి- 1,215 ఎకరాలు కాగుచేయబడినవి 3,102 ఎకరాల గుంటలు, 831 పెంట ఎరువు గుంటలు త్రవ్వబడ్డాయి 3,859 ప్రదర్శన, ప్రయోగాత్మక ప్లాట్లు వేయబడినవి- 630 ఎకరాలలో పశుపుష్టాలు, కూరగాయల మొక్కలు నాటబడ్డాయి 2,504 యింటిపోటలు వేయబడినవి-

పశుపోషణ రంగంలో జరిగిన కృషిలో 896 నాటికరం పశువులకి పశుపోట్టడం, 587 విదేశీ పశువులకి పిట్టలిచ్చి పంచిపెట్టడం చేపట్టినాయి

ఆరోగ్యం, పారిశుద్ధ్య కార్యక్రమాలక్రింద 37 మంచినీటి బావులు నిర్మించబడినవి- 38 బావుల పునరుద్ధరింపబడినవి- 503 మరుగుదొడ్లు, 244 బాగకాని పాయిలు, 7,744 గజాల మురుగు కాలువలు నిర్మించబడినవట 206 మురికినీటి గుంటలు త్రవ్వబడినవి

రాజపోకల కృషిగురించిన నివేదిక ప్రకారం 6 మైళ్ల పొడుగు తారురోడు, 2 న్నర మైళ్ల కచ్చారోడు నిర్మించబడినవి 15 మైళ్ల కచ్చారోడు మరమ్మతు చేయబడినవి

విద్య, సాంఘిక విద్యా కార్యక్రమాలక్రింద 3 కొత్త పాఠశాలలు ప్రారంభించబడినవి 10 మందు మూడూ పాఠశాలలు వృత్తివిద్యా పాఠశాలలుగా మార్చబడినవి- ఆంధ్ర ప్రజల అర్థనిచేత యాంట్లు అభివృద్ధి చేయబడినవట 35 కమ్యూనిటీ కేంద్రాలు, 14 వయోజన విద్యా కేంద్రాలు ప్రారంభమైనవట ఆ నివేదిక ప్రకారం యీ నెలలో అక్షరాస్యులయినవారి సంఖ్య 304

సాహిత్య రక్షణకై శిబిర నిర్వహణ

ఆంధ్ర రచయితల సంఘం తీర్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 24

ఆంధ్ర రచయితల సంఘం కార్యనిర్వాహక వర్గం తొలి సమావేశం 21వ తేదీ శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనంగారి అధ్యక్షతన జరిగినది సభకు 14 మంది కార్యవర్గ సభ్యులు హాజరైరి

కార్యదర్శి శ్రీ వి రామరాజు తెలంగాణా రచయితల సంఘం తరుపరపిధి పెంచుకొని ఆంధ్ర రచయితల సంఘంగా పరిణమించినందున దీని కాధ్యత కాలా విస్తృతమైనదనియు, తెలంగాణా రచయితల సంఘంగా ఈ సంస్థ కీర్తి ప్రతిష్ఠలు ఆర్జించిన దనియు ఉగ్గడిస్తూ సభ్యుల పరిచయం చేసినారు.

అస్వస్థులు శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం తమ ఉపన్యాసములో ఈ సంఘం ద్వారా శాశ్వతమైన సారస్వత సేవచేయ గలిగితే ధన్యులమవుతాము, నృపనాత్మక రంగంలో కాటూరి వంటి వారితో చాటు విద్యద్రంగంలో మల్లాది వంటివారితో డాటు కలగడంచేత అంగబలం కూడా చేకూరిందని,అర్థబలం కూడా లేకపోదని ఆశాభావం వెలిబుచ్చినారు సారస్వత రంగంలో అందరికి పనికివచ్చేటట్టి నిర్మాణకార్యక్రమం ఉంటే ప్రజాదరం ప్రభుత్వాదరం పొంది సంస్థ చక్కగా పనిచేయగలదని అన్నారు

అధ్యక్షోపన్యాసం తరువాత కీర్తిశేషులు శ్రీ కాగంటి శేషయ్యగారి మృతికి సంతాపం, గత కార్యనిర్వాహక సమితికి అభినందనలు తెలుపుతూ తీర్మానాలు అంగీకరింపబడ్డవి

తరువాత అదాయ వ్యయముల లెక్కలు ఆమోదింపబడినవి,

సీడన సహాయ కార్యదర్శిగా పోవలంబి సంవత్సర ఆదాయ వ్యయముల అందజా ప్రవేశపెట్టబడి ఆమోదింపబడినది

పంపు శాఖ కార్యక్రమంలో ఆసుంతుల వర్ధనుడు, సాహిత్య సభలు, సమావేశాలు, కవిసమ్మేళనాలు, సాహిత్య శిబిరాలు నిర్వహించుట, పుస్తకప్రచురణలు చేయుట, తెలుగు మాండలికములు జానపదులు సేకరించుట, కీ శే సురవరం ప్రతాపరెడ్డిగారి ముద్రితాముద్రిత గ్రంథములు ప్రచురించి వారి స్మారకనిధిని విస్తారచేయు ప్రచురణము, ముఖ్యమైన అంశాలుగా అంగీకరింపబడినవి రచయితల సంఘపక్షమున ఆయాఆశయములను అమలుపరచుటకు వివిధ ఉపదేశములు విస్తారుచేయబడినవి- ఇదివరకున్న తెలంగాణా రచయితల సంఘం శాఖలను పునర్వ్యవస్థీకరించి ఆంధ్ర దేశమంతటా క్రొత్త శాఖలు నెలకొల్పుటకై కార్యదర్శి దేశమంతటా తెలుగుమాట్లాడే లేఖరులకు లేఖలు వ్రాయుటలో లేకపోవటం వల్ల వ్యవహారంలో చాలాశ్రమ పడుతున్నదని ఇంగ్లీషులో వ్రాయవలసి వస్తున్నదని కనుక ఆంధ్ర ప్రభుత్వం వీలయినంత త్వరలో తగిన కార్య తీసికొని ఒక ముద్రా లేఖను అమోదించి దేశానికందివ్వగలదని కోరుతూ తీర్మానించబడినది

విద్యార్థులు యువ రచయితలు వివిధ సాహిత్య రంగములలో రచనా సామర్థ్యం పెంపొందించుటకు సదుపాయము కలుగుటకై వారికి తగు శిక్షణము, ప్రోత్సాహము ఇచ్చుటకు ఆంధ్రప్రదేశమున వివిధ ప్రాంతము లందు సాహిత్యశిబిరము నడుపవలెనని తీర్మానించుటకు వాని నిర్వహణకు మిగుపనస్థులలో కూడిన ఒక ఉపసంఘము నియమించ నైనది

శ్రీ తుమ్మపర్లరంగారావుగారు, శ్రీ వి దుర్గ వేంకటేశయ్య, శ్రీ వి మూర్తి ఆంజనేయశర్మ శ్రీ పరాయణం కృష్ణమూర్తి శాస్త్రి గార్లు, శ్రీ వి రామరాజుగారు సమావేశము

హత్యకేసులో నిర్దోషి అనితీర్పు

హైదరాబాద్ ఏప్రిల్ 24

ప్రాసిక్యూషన్ వారి వాదం నేరాన్ని నిరూపితం చేసేదిగా లేదని హైదరాబాద్ జిల్లామరియు సెషన్స్ జడ్జి సమీయుద్దీన్ మహమద్ నిన్న వెంకటరెడ్డి నిర్దోషి అనితీర్పునిచ్చారు 1953 అక్టోబర్ 28 న వెంకటరెడ్డి ఏదో అస్థితగా దా సందర్భంలో (కాచ్చవల్లి) కనబడినాడన నంగా రెడ్డిం హత్య చేశాడని నేరం ఆరోపింపబడి ఉండెను

జాతీయ విజ్ఞాన సేవా కేంద్రాలు

ఆంధ్రలోని ఆరు బ్లాకులలో అనుకున్న దానికంటె ఎక్కువ పని జరిగిన వైనం

హైదరాబాద్, ఏప్రిల్ 24

ఆంధ్ర ప్రాంతంలో 1955 56 సీరీస్‌లోని 6 జాతీయ విజ్ఞాన సేవా కేంద్రాలలో 1957 ఫిబ్రవరిలో జరిగిన కృషిపై ప్లానింగ్ అభివృద్ధిశాఖ తయారుచేసిన మాసిక నివేదిక ప్రకారం ఖర్చులో ప్రణాళికవంతుగా రూ 21,054, నిల్వలుగా రూ 16,682 వసూలయినవి దేవరకొండ తాలూకా కమ్యూనిటీలోని నిర్మాణం నిమిత్తం 10 సెంట్ల భూమిని, అనస్థలానికి, పిల్లల పార్కుకి 33 సెంట్ల భూమిని విరాళమిచ్చినట్లుగా కూడా అందినట్లు తెలుస్తున్నది ఈ నెలలో యీ ఆరు బ్లాకులలోనూ ప్రభుత్వం రూ 76,504 ఖర్చుచేసింది మూడు శిక్షణా శిబిరాలు కూడా యేర్పాటు చేయబడినవి వీటిలో 122 మంది గ్రామీణులకి గ్రామనాయక శిక్షణ యివ్వబడింది ఈ ఆరు బ్లాకుల పేర్లు యిలా: కోసిగి, దేవరకొండ, నందవరం, పెద్దతుంబళం, మాచెర్ల, తలుపుల.

వ్యవసాయ రంగంలో అశించిన లక్ష్యాలకంటే యెక్కువే సాధించబడినట్లు ఇలా అధికమైన ఫలితాలు సాధించబడిన అంశాలు యివి: రసాయన యెరువుల వంపిణీ, ప్రదర్శనల యేర్పాటు, యెరువుగుంటల తవ్వకం, ఉత్తమ విత్తనాల పంపిణీ, జపాను పద్ధతి వరిసాగు విషయంలో ప్రచారం పశుపోషణ రంగంలో, 70 ఆబోతులు, 1,873 జాతిపక్షులు పంచిపెట్టబడినవి 32,689 యెకరాలకి నీటి పారుదల లభించేయబడింది 59,926 యెకరాలు సాగు చేయబడ్డాయి

'ఆరోగ్యం, పారిశుద్ధ్యం' కార్యక్రమం క్రింద 52 మంచి నీటి బావులు నిర్మించబడ్డాయి 208 బావులు పునరుద్ధరింపబడినవి- 945 మరుగు దొడ్లు 33,964 గజాల మురుగు కాల్వలు నిర్మించబడినవి-

విద్య, సాంఘిక విద్యా కార్యక్రమం క్రింద 29 కొత్త పాఠశాలలు ప్రారంభింపబడినవి 93 మామూలు పాఠశాలలు వృత్తి విద్యా పాఠశాలలుగా మార్చబడినవి ప్రజల అర్థనిచేత యాంట్లు 717 అభివృద్ధి చేయబడినవి- 283 కమ్యూనిటీ సెంటరు 52 వయోజన విద్యా కేంద్రాలు ప్రారంభింపబడినవి 1179 మంది వయోజనులు అక్షరాస్యులు చేయబడినారు

27 సహకార సంఘాలు ప్రారంభింపబడినవి 5,487 మంది కొత్త సభ్యులు చేర్చబడ్డారు

ఈ సంవత్సరం 1957 ఫిబ్రవరి వరకూ జరుపబడినకృషి సమన్వయించి యీ ఆరు బ్లాకులకు మిగుల స్థానాలు యివ్వబడినవి-

1 తలుపుల, 2 పెద్దతుంబళం 3 దేవరకొండ, 4 మాచెర్ల, 5 నందవరం, 6 కోసిగి

[illegible]

కరాచి, ఏప్రిల్ [illegible]

పాకిస్తాన్ జాతీయ [illegible] సమయుక్త వయోజన వర్గాల బిల్లును ఆమోదించడంలో మొత్తం పాకిస్తాన్ అంతటా సంయుక్త వయోజన వర్గాల విధానం అమలులోనికి వస్తుంది

బిల్లుకు వ్యతిరేకంగా 14, అనుకూలంగా 36 ఓట్లు వచ్చినవి

ఈ బిల్లును వ్యతిరేకిస్తూ పాకిస్తాన్ ప్రజల ప్రదర్శనలు జరిపి ప్రత్యేక నియోజకవర్గ గడ్డి తొక్కుడు దహనం చేయడం జరగకుండా విధి తమే

రాజకుమారి అమృత కౌర్

గవర్నర్ పదవి నిరాకరించినదట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

కేంద్ర ప్రభుత్వ మాజీ ఆరోగ్య మంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ గవర్నర్ పదవిని యివ్వజూపగా నిరాకరించినట్లు తెలుస్తున్నది

ఆమె అక్టోబర్‌లో న్యూఢిల్లీలో జరగనున్న అంతర్జాతీయ రెడ్‌క్రాస్ మహాసభ సందర్భంలో తీసికొనే కార్యక్రమంలో పాల్గొనుచున్నట్లు తెలుస్తున్నది

[illegible] ప్రధానమంత్రి

శ్రీమతి విజయలక్ష్మీ పండిత్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

కేంద్ర ప్రభుత్వ ఉపమంత్రిణిగా నిన్న ప్రమాణ స్వీకారం చేసిన శ్రీమతి విజయలక్ష్మీ పండిత్ వ్యవహారాలశాఖకు నాయకురాలుగా నియమింపబడింది

[illegible]

ఆంధ్రలో జయప్రకాశ్ పర్యటన

హైదరాబాద్, ఏప్రిల్ 24

విశాఖపట్టణం, తూర్పుగోదావరి జిల్లాలలో ఈనెల 29 నుండి మే 1 వరకు శ్రీజయప్రకాశ్ నారాయణ పర్యటించగలరు

యీ ఆరు బ్లాకులకు మిగుల స్థానాలు యివ్వబడినవి-

1 తలుపుల, 2 పెద్దతుంబళం 3 దేవరకొండ, 4 మాచెర్ల, 5 నందవరం, 6 కోసిగి

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్
కార్యాలయము హైద్రాబాద్

నోటీసు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ కార్యాలయము సైఫాబాద్ "నాసిమన్" భవనమునుండి మోజంజాహీమార్కెట్టు దగ్గిర జాంబాగ్‌లో 'మహాభూపాల్ మంజిల్' అను భవనమునకు మార్చబడినది. కమీషన్ నూతన భవనమందు 27-4-1957 తేది నుండి పనిచేయుట ప్రారంభించును.

సం॥ పి. కె. నాయుడు
కార్యదర్శి.

4 వ సంయుక్త వారము.

'అల్లాఉద్దీన్ అద్భుతదీపము'

(తెలుగు)

తారాగణం అంజలి